బలగం TV
BALAGAM

నిజమే మా బలం..ప్రజలే మా బలగం

BALAGAM TV DIGTAL NEWS PAPER/ balagamtv100@gmail.com

హైదరాబాద్ గురువారం10, సెప్టెంబర్-2026 | balagamtv100@gmail.com | పేజీలు-8

హామీలు నెరవేర్చని సర్కార్ గద్దె దిగాలి



బ్యాంక్ ఖాతాదారులకు అలర్ట్..



- సెప్టెంబర్ 11 నుంచి వరుస సెలవులు..!

హైదరాబాద్, సెప్టెంబర్ 09:

దేశవ్యాప్తంగా బ్యాంకు ఖాతాదారులకు సెప్టెంబర్ 11 నుంచి వరుసగా మూడునాలుగు రోజులపాటు బ్యాంకు సేవల కు తీవ్ర అంతరాయం కలిగే అవకాశం ఉంది. బ్యాంకు ఉద్యోగ సంఘాలు సమ్మెకు పిలుపునివ్వడం, దానికి వరుస సెలవులు జత కలవడమే ఇందుకు కారణం. దాంతో ముఖ్యమైన ఆర్థిక లావాదేవీలు ఉన్న వారు ముందుగానే తమ పనులను పూర్తి చేసుకోవాలని బ్యాంకులు సూచిస్తున్నాయి. వివరాల్లోకి వెళ్తే.. తమ ప్రధాన డిమాండ్ల సాధన కోసం యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ సమ్మెకు పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా సెప్టెంబర్ 11 శుక్రవారం నాడు దేశవ్యాప్తంగా ఒకరోజు సమ్మె చేపట్టనుంది. ఆ తర్వాత రోజు సెప్టెంబర్ 12 రెండో శనివారం, సెప్టెంబర్ 13 ఆదివారం సాధారణ సెలవులు. ఇక సెప్టెంబర్ 14 సోమవారం వినాయక చవితి పండుగ సందర్భంగా పలు రాష్ట్రాల్లో బ్యాంకులకు సెలవు ప్రకటించారు.దాంతో శుక్రవారం నుంచి సోమవారం వరకు వరుసగా నాలుగు రోజులు బ్యాంకులు మూతపడనున్నాయి. వారానికి 5 రోజుల పనిదినాలను అమలు చేయాలన్నది బ్యాంకు ఉద్యోగ సంఘాల ప్రధాన డిమాండ్‌గా ఉంది. దీనిపై 2024 లోనే సూత్రప్రాయ అంగీకారం కుదిరినప్పటికీ.. అమలులో తీవ్ర జాప్యం జరుగుతోందని యూనియన్లు ఆరోపిస్తున్నాయి. దాంతోపాటు సవరించిన పనితీరు ఆధారిత ప్రోత్సాహకాల పథకాన్ని సమీక్షించాలని, పెన్షన్ సంబంధిత సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నాయి.ఈ విషయమై సెప్టెంబర్ 9న ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్, ప్రభుత్వ అధికారులతో జరిపిన చర్చలు విఫలమయ్యాయి. బ్రిక్స్ సదస్సు నేపథ్యంలో సమ్మెను వాయిదా వేయాలని అధికారులు కోరినా, స్పష్టమైన హామీ లభించకపోవడంతో యూనియన్లు అందుకు నిరాకరించాయి. డిమాండ్లు నెరవేరనిపక్షంలో తమ ఆందోళనను మరింత ఉద్ధృతం చేస్తామని యూఎఫ్ బీయూ హెచ్చరించింది. సెప్టెంబర్ 28 నుంచి 30 వరకు మూడు రోజుల పాటు, అక్టోబర్ 26 నుంచి నిరవధిక సమ్మెకు దిగుతామని స్పష్టంచేసింది.ఈ నేపథ్యంలో ఖాతాదారులు నగదు డిపాజిట్లు, విత్‌డ్రాలు,

మిగతా 3లో..

ఏఐ ఫొటోలు వాడిన వారిపై చర్యలు



- అసత్య కథనాలను సహించబోం
- మీడియా భాగస్వామ్యం కావొద్దు
- ఇది బీఆర్ఎస్‌పై సర్కార్ కుట్ర
- పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, సెప్టెంబర్ 09: కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన ఫొటోలు ఏఐ రూపొందించిన చిత్రాలని, ఇలాంటి వాటిని వాడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో బీఆర్ఎస్ నేతలపై అసత్య ప్రచారం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ, దాని అనుబంధ సోషల్ మీడియా హ్యాండిల్స్ ఏఐ

మిగతా 3లో..

ప్రశ్నలకు బదులివ్వలేకనే సస్పెన్షన్

- ప్రజాసమస్యల నుంచి పలాయనం
- మైకులు ఆపినా ప్రజాక్షేత్రంలో బీఆర్ఎస్ పోరాటం ఆగదు
- సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో హిట్లర్ నియంతృత్వ పోకడలు
- నిర్బంధం పెరిగితే తిరుగుబాటే
- కాంగ్రెస్ ప్రభుత్వం అహంకారానికి తెలంగాణ ప్రజలే బుద్ధి చెప్తారు
- బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత హరీశ్‌రావు



హైదరాబాద్, సెప్టెంబర్ 09: శాసనసభలో బీఆర్ఎస్ సభ్యులపై వేటు వేయడం అంటే ప్రతిపక్షాన్ని సస్పెండ్ చేయడం కాదని, తెలంగాణ ప్రజలగొంతు నొక్కడమేనని మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ టీ హరీశ్‌రావు పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాలు అంటే ప్రతిపక్షాన్ని వేధించడం, టార్గెట్ చేయడం కాదని, ప్రజల సమస్యలపై లోతుగా చర్చించి పరిష్కారం చూపడం అని బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. మూడు రోజులుగా సాగుతున్న సమావేశాల్లో ఒక ప్రజా సమస్య పైనైనా సమగ్ర చర్చ జరిగిందా? ఏ ఒక ప్రభుత్వ విధానంపైనైనా స్పష్టత ఇచ్చారా? అని ప్రశ్నించారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమవుతున్నాయని తెలిసి రాష్ట్రంలోని వివిధ వర్గాల ప్రజలు ఎన్నో ఆశలతో తమను కలిసి వందలాది వినతిపత్రాలు అందజేశారని హరీశ్‌రావు వెల్లడించారు. తమ బాధలను, సమస్యలను శాసనసభ వేదికగా లేవనెత్తాలంటూ ప్రజలు, ఉద్యోగులు, యువకులు నిరంతరం ఫోన్లు చేస్తూ మెసేజ్‌లు పెడుతున్నారని తెలిపారు. ప్రజలు తమ గొంతును అసెంబ్లీలో వినిపించాలని ప్రాధేయపడు తుంటే, చర్చ జరగకుండా తమను బలవంతంగా బయటకు పంపించి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పాలనలో తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారని ఆరోపించారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియ ఎప్పుడు పూర్తి చేస్తారని ఆర్టీసీ కార్మికులు, నిషేధిత జాబితా నుంచి తమ భూములను ఎప్పుడు తొలగిస్తారని రైతులు, జీవో 97ను ఎప్పుడు రద్దు చేస్తారని పాలిటెక్నిక్ విద్యార్థులు నిలదీస్తున్నారని పేర్కొన్నారు. వీటితోపాటు నోటిఫికేషన్ల కోసం ఎదురు చూస్తున్న నిరుద్యోగులు, డీఏ, పీఆర్సీ కోసం ఉద్యోగులు, కారుణ్య నియామకాల కోసం సింగరేణి కార్మికు లు, పెన్షన్ల పెంపు కోసం వృద్ధులు కండ్లల్లో ఒత్తులు వేసుకొని చూస్తున్నారని, ఈ అంశాలన్నీ సభలో ప్రస్తావనకు వస్తే జవాబు చెప్పలేమన్న భయంతోనే ప్రభుత్వం తమను సస్పెండ్ చేసి పారిపోయిందని దుయ్యబట్టారు. శాసనసభలో మైకులు కట్ చేసి, సభ్యులను సస్పెండ్ చేసి బలవంతంగా గొంతు నొకవచ్చే మో గానీ ప్రజాక్షేత్రంలో తమ గళాన్ని ఆపడం ఎవరి తరమూ కాదని హరీశ్‌రావు స్పష్టంచేశారు. ప్రభుత్వం ఎంతగా అణచివేయాలని చూస్తే, ప్రజాసమస్యలపై

మిగతా 3లో..

కాంగ్రెస్ కుటిల రాజకీయం..

- ఎమ్మెల్సీ అనని మాటలు అన్నట్టుగా చిత్రీకరణ
- కేసీఆర్‌ను హత్యచేసేందుకు రేవంత్ సర్కార్ కుట్ర
- అసెంబ్లీ వ్యవహారాలు, ఘటనలపై గవర్నర్‌కు చెప్పాం
- ప్రతి అంశంపై విచారణ జరిపిస్తామని హామీ ఇచ్చారు
- న్యాయం జరుగకుంటే జాతీయ సంస్థలను ఆశ్రయిస్తం
- గవర్నర్ శుక్లాను కలిసిన అనంతరం మీడియాతో బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్, సెప్టెంబర్ 09:

'కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలు, 420 హామీలను 100 రోజుల్లోనే అమలు చేస్తామని అధికారంలోకి వచ్చింది. 1,000 రోజులైనా వాటిని అమలుచేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. దీనిపై గవ ర్నర్‌కు సమగ్రంగా వివరించాం' అని కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాల నలో తెలం గాణ ప్రజలు, ముఖ్యంగా రైతులు, విద్యార్థులు, నిరుద్యోగ యువత ఎదురొంటున్న సమస్యలను వివరించామని తెలిపారు. రైతులు ఎదుర్కొం టున్న సమస్యలు, వారికి కాంగ్రెస్ ఇచ్చిన హామీలు, వాటి అమలు తీరుపై తమ వాదనను ఆయన ముందుంచామని చెప్పారు. రాష్ట్రంలోని పాలిటెక్నిక్ విద్యార్థుల ఆందోళన, వారి డిమాం డ్లను వివరిస్తూ, వారి ఆందోళనను పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవా లని కోరిన ట్టు తెలిపారు. ప్రజల తరపున ప్రశ్ని స్తున్న ప్రతి పక్షంపై ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుతోపాటు, క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను కూడా గవర్నర్ దృష్టికి తీసుకెళ్లినట్టు పేర్కొన్నారు.

కాంగ్రెస్‌వి శిఖండి రాజకీయాలు

- మహిళా ఎమ్మెల్యేలపై మగ పోలీసులు దాడి చేశారు
- మాపై దాడి జరిగినా ప్రభుత్వం సభలో ప్రకటన చేయలేదు
- మాకు ఆత్మగౌరవం లేదా? మాట్లాడే అవకాశమూ ఇవ్వలేదు
- అసెంబ్లీ లాబీలో మీడియా చిట్‌చాట్‌లో బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు సబితాఇంద్రారెడ్డి, సునీతాలక్ష్మారెడ్డి, కోవ లక్ష్మి

3లో..

అసెంబ్లీ సాక్షిగా సీఎం అబద్ధాలు..

- ఫేక్ ఖాతాపై హోదా మరిచి ప్రస్తావన
- బీఆర్ఎస్‌దే అంటూ బద్నాం
- సీఎం వ్యాఖ్యలను తిప్పికొట్టిన నెటిజన్లు
- కాంగ్రెస్ ఖాతాగా తేటతెల్లం
- కాసేపటికే 'ఎక్స్' నుంచి తొలగింపు



హైదరాబాద్, సెప్టెంబర్ 09: శాసనసభ సాక్షిగా సీఎం రేవంత్‌రెడ్డి అబద్ధాలను వల్లెవే స్తున్నట్టు మరోసారి నిరూపితమైంది. బీఆర్ఎస్ పార్టీని, తొలి ముఖ్యమంత్రి కేసీ ఆర్‌ను బదనాం చేయడమే లక్ష్యంగా బుధ వారం మరో విషప్రచారానికి ఒడిగట్టారు. సోషల్ మీడి యాలోని ఓ ఫేక్ ఖాతాలో కేసీఆర్‌ను బదనాం చేసేలా ఒక కామెంట్‌ను పోస్టు చేయించి దాన్ని సభలో చదివి ప్రజల్లో తప్పుడు అభిప్రాయం తెచ్చే ప్రయత్నం చేశారు. నిన్న ఎర్రవల్లిలో కాంగ్రెస్ కార్య కర్తలు, నాయకులు కేసీఆర్ నివాసం వద్ద చేసిన హైడ్రామాను తమకు అనుకూలంగా మలుచుకునేందుకు, ప్రజల దృష్టి మరల్చేందుకు సభలో సీఎం అబద్ధాల ప్రచారానికి తెరలేపారు. బీఆర్ఎస్ పార్టీకి ఏమాత్రం సంబంధంలేని, కాంగ్రెస్ ప్రేరేపిత, కాంగ్రెస్ పార్టీ ప్రాయోజిత ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలో సంధ్యారావు బీఆర్ఎస్ పేరుతో ఒక ఖాతాను తెరిచారు. ఆ నకిలీ ఖాతా ద్వారా బీఆర్ఎస్ పార్టీపై కొంత కాలంగా కాంగ్రెస్ విషప్రచారం చేస్తున్నది.నిన్నటి ఘటనపై కూడా ప్రజల్లో తప్పుడు సంకేతం వెళ్లేలా కొన్ని అంశాలను ఆ ఖాతా ద్వారా ప్రచారం చేశారు. ఆ ఖాతాలో పేర్కొన్న అంశాన్ని సీఎం రేవంత్‌రెడ్డి శాసనసభలో బుధవారం చదివి వినిపించారు. సభలో సీఎం మాట్లాడుతూ 'కుట్రలో భాగంగా కేసీఆర్ ఉన్మాదిగా మారి ఆదేశాలు ఇచ్చారు. ఆ ఆదేశాన్ని నేను చెప్పడం లేదు.. సంధ్యారావు బీఆర్ఎస్ అంతర్జాతీయ కార్యదర్శి చెప్తున్నారు. 'కేసీఆర్ గారి ఆదేశాల మేరకు దళితులు అడుగుపెట్టిన నివాసం చుట్టూ ఉన్న నేలంతా మైలపడటంతో పసుపు నీటితో శుద్ధి చేయడం జరిగింది' అని అందులో చెప్పారు అని సీఎం సభలో చెప్పారు.

మిగతా 3లో..

దళితబంధు కేసీఆర్ చలవే

- తెలంగాణలో దళితులను ఉప ముఖ్యమంత్రిని చేసింది బీఆర్ఎస్సే
- హైదరాబాద్‌లో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం పెట్టింది కేసీఆరే
- హామీలు, సమస్యలపై సభలో సమాధానం చెప్పలేకనే ఎదురుదాడి
- కేసీఆర్ ఇంటి ముట్టడికి కాంగ్రెస్ పార్టీ పిలుపునివ్వడం ఏం సంస్కృతి?
- నిండుసభలో కేసీఆర్ చావును కాంగ్రెస్ సభ్యుడు కోరడం తగునా?
- సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర, ఖమ్మం జడ్పీ మాజీ చైర్మన్ లింగాల
- ఎమ్మెల్యేల అడ్డగింత'లో హైకోర్టు వ్యాఖ్యలే కాంగ్రెస్‌కు చెంపపెట్టు

మిగతా 3లో..

బీఆర్ఎస్ సభ్యులపై సస్పెన్షన్ వేటు

- సెషన్ మొత్తం నుంచి వెలివేసిన ప్రభుత్వం
- సభ ప్రారంభమైన 40 నిమిషాల్లోనే బహిష్కరణ
- మూడు వాయిదా తీర్మానాలిచ్చిన బీఆర్ఎస్
- చర్చ కోసం పట్టుబట్టిన గులాబీ ఎమ్మెల్యేలు
- స్పీకర్ వెల్‌లోకి వెళ్లి ప్లకార్డులతో ఆందోళన
- వాయిదా తీర్మానాలను తిరస్కరించిన స్పీకర్
- ఎదురుదాడికి దిగిన అధికారపక్ష సభ్యులు
- విపక్ష ఎమ్మెల్యేల సస్పెన్షన్‌కు మంత్రి తీర్మానం
- పేర్లు లేని శాసనసభ్యులను సైతం సస్పెన్షన్





హైదరాబాద్, సెప్టెంబర్ 09: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్ష బీఆర్ఎస్ ఎమ్మెల్యేలందరినీ శాసనసభ నుంచి సస్పెండ్ చేసింది. వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన మూడోరోజే ప్రతిపక్ష సభ్యులందరినీ మూకుమ్మడిగా బయటకు పంపింది. నిరసన తెలుపుతున్నారనే నెపంతో సమావేశాలు ప్రారంభమైన 40 నిమిషాల్లోనే బహిష్కరణ వేటువేసింది. మొత్తం 27 మంది ఎమ్మెల్యేలను సెషన్ మొత్తానికి సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నది. అధికార పక్షాన్ని నిలదీసే ప్రతిపక్ష ఎమ్మెల్యేలను దీటుగా ఎదుర్కోవాల్సిన ప్రభుత్వం.. సస్పెన్షన్ అస్త్రాన్ని ప్రయోగించడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రజాసమస్యలపై చర్చించడానికి

మిగతా 3లో..

ఉద్యోగుల సభ తాత్కాలిక వాయిదా



- వెల్లడించిన ఎంప్లాయిస్ జేఏసీ
- అసెంబ్లీ నేపథ్యంలో వెనక్కి?
- మూడు అంశాలపై లిఖిత పూర్వక హామీ: 18న చర్చలు
- ఆ తర్వాత పరిష్కరించకపోతే సమరమే: జేఏసీ నేతలు

మిగతా 3లో..

బలగం TV BALAGAM

balagamtv100@gmail.com

మహబూబ్‌నగర్ జిల్లాలో దారుణం..



లారీలో చెలరేగిన మంటలు..

ఓవ్యక్తి, 200 మేకలు సజీవదహనం

హైదరాబాద్, సెప్టెంబర్ 09: మహబూబ్‌నగర్ జిల్లా లో దారుణం చోటు చేసుకుంది. లారీలో మంటలు చెలరేగి ఓ వ్యక్తి సజీవదహనమవ్వగా సుమారు 200 వందల మేకలు(200 స్క్రీఫ్ం) మృతి చెందాయి. ఈ విషాదకర సంఘటన భూత్పూర్ వద్ద చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. హైదరాబాద్ నుంచి కర్నూల్‌కు మేకల లోడ్ వెళ్తున్న లారీ అదుపు తప్పి జాతీయ రహదారిపై సూచిక బోర్డును ఢీకొట్టడంతో లారీలోఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ఓ వ్యక్తి, మేకలు సజీవదహనమయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

దళితులకిచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి..

అసెంబ్లీ సాక్షిగా సీఎం దిగజారుడు రాజకీయాలు



శాసన మండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి

హైదరాబాద్, సెప్టెంబర్ 09: చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ సహా దళితులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని తెలంగాణ శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి డిమాండ్ చేశారు. దళిత అభ్యున్నతికి గత కేసీఆర్ ప్రభుత్వం కృషి చేస్తే, రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఫేక్ ప్రచారాలు, డైవర్షన్ రాజకీయాలతో కాలం వెళ్లదీస్తున్నదని ఆరోపించారు. అంబేదర్ ఆశయ సాధనకు కేసీఆర్ ప్రాధాన్యమిచ్చారని, అందుకే హైదరాబాద్ నడిబొడ్డున 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతోపాటు నూతన సచివాలయానికి అంబేదర్ పేరు పెట్టారని కొనియాడారు. 70 ఏండ్ల కాంగ్రెస్ నిర్లక్ష్యం వల్ల మగ్గిపోయిన దళిత కుటుంబాలకు రూ.10 లక్షలు నేరుగా అందించే విప్లవాత్మక దళితబంధును కేసీఆర్ ప్రవేశపెట్టారని గుర్తుచేశారు.ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ఇచ్చిన హామీలను విస్మరించిందని విమర్శించారు. అంబేదర్ అభయహస్తం కింద రూ.12 లక్షల సాయం చేస్తామని గ్యారంటీ కార్డులిచ్చి మోసం చేయడమే కాకుండా, పాత దళితబంధును పకనబెట్టారని మండిపడ్డారు. పదో తరగతి నుంచి పీహెచ్‌డీ వరకు విద్యార్థులకు రూ.10వేల నుంచి రూ.5 లక్షల వరకు ఇస్తామన్న హామీలను గాలికొదిలేశారన్నారు. అసెంబ్లీలో కార్యకర్తల ఫేక్ ఐడీలతో తయారుచేసిన కంటెంట్‌ను ప్రదర్శిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి దిగజారుడుతనానికి పరాకాష్టగా నిలిచారని ధ్వజమెత్తారు. ప్రభుత్వ వైఫల్యాలు, ప్రతిపక్షాల ప్రశ్నల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే సీఎం రేవంత్ రాజీనామా రాగం అందుకున్నారని ఆరోపించారు. కేసీఆర్ చావును కోరుకునేలా వ్యాఖ్యలు చేయించడం, నివాసంపై దాడులను ప్రోత్సహించడం కాంగ్రెస్ పాశవిక రాజకీయాలకు నిదర్శనమని స్పష్టంచేశారు.

పోలీసు బలగాలతో ఉద్యమాన్ని ఆపలేరు



- సర్కార్‌పై సర్పంచుల సంఘం జేఏసీ ఆగ్రహం
- ఉద్రిక్తంగా అసెంబ్లీ ముట్టడి

హైదరాబాద్, సెప్టెంబర్ 09: గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన అసెంబ్లీ ముట్టడి ఉద్రిక్తంగా మారింది. జేఏసీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్యగౌడ్ నాయకత్వంలో వివిధ జిల్లాల నుంచి భారీగా తరలివచ్చిన మాజీ సర్పంచులు శాసనసభవైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించారు.తమ న్యాయమైన సమస్యలను పరిషరించాలని, అసెంబ్లీ వేదికగా మాజీ సర్పంచుల గోడు వినిపించాలని డిమాండ్ చేస్తూ నిరసనకారులు పెద్దపెట్టున నినాదాలు చేశారు. జేఏసీ నాయకులను పోలీసులు మార్గమధ్యంలోనే అడ్డుకోవడంతో తోపులాట జరిగింది. పోలీసులు సుర్వి యాదయ్యగౌడ్‌తోపాటు జేఏసీ ముఖ్య నేతలను అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్లకు తరలించారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ పోలీసు బలగాలతో తమ ఉద్యమాలను ఆపలేదని, మాజీ సర్పంచులకు రావలసిన నయాపైసా సహా మొత్తం బకాయిలు ప్రభుత్వం చెల్లించేవరకు తమ పోరాటం ఆగదని తేల్చిచెప్పారు. 33 నెలలుగా ప్రభుత్వం బిల్లులు మంజూరు చేయకపోవడంతో తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక చాలామంది తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం జరుగుతున్న శాసనసభ సమావేశాల్లో మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లుల సమస్యపై సమగ్రంగా చర్చించి, తక్షణమే నిధులు విడుదల చేసి న్యాయం చేయాలని జేఏసీ నేతలు డిమాండ్ చేశారు.

వరంగల్ ఎమ్మెల్సీల సీడీపీ నిధులు విడుదల చేయండి

మంత్రి పొంగులేటికి మండలి చైర్మన్ ఆదేశం



హైదరాబాద్, సెప్టెంబర్ 09: వరంగల్ ఎమ్మెల్సీల పెండింగ్ నియోజకవర్గ అభివృద్ధి(సీడీపీ) నిధులను వెంటనే విడుదల చేయాలని మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి పేర్కొన్నారు. శాసనమండలిలో బుధవారం జరిగిన స్పెషల్ మెన్షన్స్ సందర్భంగా డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య ఎమ్మెల్సీల పెండింగ్ సీడీపీ నిధులపై ప్రస్తావించారు.వరంగల్ జిల్లా ఎమ్మెల్సీలకు దాదాపు రూ.113 కోట్ల ప్రతిపాదనలు చేయగా, సీఎం సూచనల మేరకు రూ.49 కోట్లు విడుదల చేస్తామని చెప్పారని అన్నారు. నేటికీ నిధులు విడుదల చేయలేదని చెప్పారు. సీఎం మాటకు కూడా విలువలేకుంటే.. ఆ నిధులను రద్దు చేయాలని డిప్యూటీ చైర్మన్ పేర్కొన్నారు. ఈ దశలో చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి జోక్యం చేసుకొని నిధుల విషయం డిప్యూటీ సీఎం పరిధిలోనిది అయినప్పటికీ.. జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా మీరు సంతకం చెస్తేనే భట్టి విక్రమార్క నిధులు మంజూరు చేస్తారని, అందువల్ల త్వరగా నిర్ణయం తీసుకొని సమస్య పరిష్కరించాలంటూ మంత్రి పొంగులేటికి చురకలు అంటిస్తూ ఆదేశాలు జారీచేశారు.

హోరెత్తిన బీఆర్ఎస్ నిరసనలు..





- వెయ్యి రోజుల కాంగ్రెస్ వైఫల్యంపై గులాబీ పోరు గ్రాండ్ సక్సెస్
- వారం రోజుల పాటు వివిధ రూపాల్లో ఎండగట్టిన నేతలు
- ఆరు గ్యారెంటీలు, 420 హామీలపై నిలదీసిన గులాబీ శ్రేణులు
- అన్ని వర్గాలను ఏకం చేసి పోరాటం

హైదరాబాద్, సెప్టెంబర్ 09: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాలతో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సారథ్యంలో నగరం వ్యాప్తంగా వెయ్యి రోజుల నిర్లక్ష్యాన్ని నిగ్గుతేల్చారు. అన్ని వర్గాల ప్రజలతో ఐక్యంగా నిరసన పోరాటాలు చేపట్టారు. బీఆర్ఎస్ మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ కార్పొరేషన్ చైర్మన్‌లు ఆయా నియోజక వర్గాల్లోని కార్యకర్తలను ఏకం చేసి పోరుబాటలో పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన వెయ్యి రోజుల నమ్మకద్రోహాన్ని ఎండగడుతూ గ్రేటర్ పరిధిలోని ప్రజలంతా బీఆర్ఎస్ నిరసనలకు మద్దతు తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నమ్మి మోసపోయిన నిరుద్యోగులు, విద్యార్థులు, ఉద్యోగ ఉపాధ్యాయులు, కార్మికులు, దినసరి కూలీలు, మహిళలలు, వృద్ధులు, దివ్యాంగులు బీఆర్ఎస్ పార్టీతో కలిసి ముందుకు సాగారు. వివిధ రూపాల్లో కాంగ్రెస్ వెయ్యి రోజుల వైఫల్యాలను ప్రజల ముందుకు తీసుకురావడంలో బీఆర్ఎస్ పార్టీకి మద్దతుగా నిలిచారు. వారం రోజుల పోరుబాట నిరసనల కార్యక్రమాల్లో పాలుపంచుకుని విజయవంతం చేశారు.సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ తార్నాక డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆలకుంట సరస్వతీహరి ఆధ్వర్యంలో మాణికేశ్వరీనగర్ కమాన్ ఎదుట ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను బుధవారం దహనం చేశారు. ఈ సందర్భంగా సరస్వతి మాట్లాడుతూ ప్రశ్నిస్తే సస్పెన్షన్.. నిలదీస్తే అరెస్టులు అన్నట్లు రేవంత్ పాలన సాగుతోందని మండిపడ్డారు. ఇదేనా కాంగ్రెస్ చెప్పిన ప్రజాపాలన అని నిలదీశారు. ఈ నిరసనలో బీఆర్ఎస్ నాయకులు ఆలకుంట హరి, బాలకిషన్‌గౌడ్, విష్ణు, అరుణ్‌కుమార్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. సమాధానం చెప్పలేకనే సస్పెన్షన్ అస్త్రంశాసనసభలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు లేవనెత్తే ప్రజా సమస్యలు, వేసే ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక ప్రభుత్వం వారిని సభ నుంచి సస్పెండ్ చేయడంపై బీఆర్ఎస్ శ్రేణులు భగ్గుమన్నారు. ప్రశ్నించే గొంతులను నొక్కేందుకే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను సస్పెండ్ చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ అప్రజాస్వామిక చర్య అని ధ్వజమెత్తారు.ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన 420 హామీలు, 6 గ్యారెంటీలు, 13 డిక్లరేషన్లను అమలు చేయడంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఘోరంగా విఫలమయ్యారని చెప్పారు. ఈ మేరకు బుధవారం నగరంలోని పలు చోట్ల సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేశారు. నిరసన ర్యాలీలతో హోరెత్తించారు. కాంగ్రెస్ సర్కార్ వెయ్యి రోజుల అసమర్థ, నిర్లక్ష్యపు పాలనను నిరసిస్తూ వారం రోజుల పాటు వివిధ రూపాల్లో చేపట్టిన నిరసన కార్యక్రమాలు విజయవంతమయ్యాయి. ఆరు గ్యారెంటీలు, 420 హామీల వైఫల్యాలపై గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో భారీ ఎత్తున ధర్నాలు చేపట్టారు. కాంగ్రెస్ వెయ్యి రోజుల్లో ప్రజలకు ఇవ్వాల్సిన సంక్షేమ ఫలాల బాకీ కార్డులను ప్రజలకు పంపిణీ చేశారు. మరుసటి రోజు గ్రేటర్ హైదాబాద్ వ్యాప్తంగా 22ఏ నిషేధిత జాబితా, ఆస్తి హక్కుల పరిరక్షణపై ప్రభుత్వాన్ని నిలదీశారు. బీఆర్ఎస్ చేపట్టిన ఈ నిరసనల్లో వేలాది మంది నిషేధిత జాబితా బాధితులు పాల్గొన్నారు. మహిళలకు ఇచ్చిన రూ.2,500 ఆర్థిక చేయూత, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వంటా వార్పు కార్యక్రమం చేపట్టారు. మహిళలు, యువతులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.యూత్ డిక్లరేషన్ పేరిట యువతను మోసం చేసిన కాంగ్రెస్ సర్కారును నిలదీస్తూ ఫీజు రీయింబర్స్‌మెంట్, జాబ్ క్యాలెండర్ అమలు, పాలిటెక్నిక్ విద్యార్థులకు చేస్తున్న అన్యాయాలను ఎండగడుతూ.. యువతతో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఆటో కార్మికులు, దినసరి కూలీలకు కాంగ్రెస్ చేసిన నమ్మకద్రోహాన్ని ఎండగడతూ ఆటోలపై భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాన్ని నిలదీశారు. చివరగా ఎన్ని నిరసన కార్యక్రమాలు చేపట్టినా, ప్రభుత్వాన్ని ఎన్నివిధాలుగా నిలదీసినా.. మొద్దు నిద్ర వీడకపోవడంతో ప్రజావాణిలో అధికారులకు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై వినతిపత్రాలు సమర్పించారు. తహసీల్దార్ కార్యాలయాలు, మున్సిపల్ ఆఫీసులను ముట్టడించారు. కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా అంబేద్కర్ విగ్రహాలకు వినతి పత్రాలు అందజేశారు. అయినా కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డికి కనువిప్పు కలిగేలా.. భవిష్యత్తులో ప్రజల పక్షాన మరిన్ని నిరసన కార్యక్రమాలు చేపడతామని బీఆర్ఎస్ శ్రేణులు హెచ్చరించారు.

కోతలెన్నో కోశారు.. చప్పున చల్లబడ్డారు



- జేఏసీ నాయకత్వంపై సోషల్ మీడియాలో ఫైర్
- రెచ్చగొట్టి.. రోడ్డెక్కించి.. కాడి వదిలేస్తారా?
- ఎందుకు వెనక్కి తగ్గారంటూ నిలదీతలు
- ఉద్యోగుల ఆశలపై నీళ్లు చల్లారంటూ ధ్వజం

హైదరాబాద్, సెప్టెంబర్ 09: 'వాట్సాప్ పోరాటాలు ఇంకెతకాలం.. రోడ్డు మీదికి రారా? అని రెచ్చగొట్టారు. మమ్మల్ని ఇంకెంతకాలం ప్రశ్నిస్తారు. బరిలోకి దిగండి.. అంటూ పిలుపునిచ్చారు. జిల్లాలన్నీ తిరిగి సన్నాహక సభలు పెట్టారు. 'జబ్బకు సంచి చేతిలో జేఏసీ జెండాతో దండు కట్టండి' అంటూ సమాయత్తం చేశారు. 10వ తేదీన వస్తారా? పీఆర్సీ, డీఏల కోసం ఇంకా రెండేండ్లు వేచిచూస్తారా? అంటూ రెచ్చగొట్టారు. తీరా అంతా సిద్ధమై 'చలో హైదరాబాద్'కు సిద్ధమయ్యాక ఇప్పుడు హక్కుల సాధన సభ వాయిదా అంటూ ఉసూరుమనించారు. కోతలెన్నో కోశారు.చప్పున చల్లబడ్డారు..' ఇదీ ఓ ఉద్యోగి సోషల్ మీడియాలో వ్యక్తంచేసిన ఆవేదన. ఇది ఆ ఒక్కరి ఆవేదనే కాదు. రాష్ట్రంలో మెజారిటీ ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆక్రందన. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఎంప్లాయీస్ జేఏసీ గురువారం నిర్వహించ తలపెట్టిన ఉద్యోగుల హక్కుల సాధన సభను జేఏసీ వాయిదా వేసింది. దీంతో ఉద్యోగులు, టీచర్లు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. జేఏసీ నాయకత్వాన్ని సోషల్ మీడియాలో ఎండగడుతున్నారు. వారి వైఖరిపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఆ నాయకత్వాన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల వాట్సాప్ గ్రూపుల్లో తూర్పారబడుతున్నారు. జేఏసీ నాయకత్వం దశలవారీ ఉద్యమ కార్యాచరణను ప్రకటించింది. జిల్లాల పర్యటనలు, సమావేశాలతో ఉద్యోగుల్లో ఉద్యమ వాతావరణాన్ని రగిలించింది. ఈ ధర్నాలో పాల్గొని గర్వపడుతావా? లేక ఒక క్యాజువల్ లీవ్ కోసం చరిత్రలో నిస్సహాయుడిగా ఉండిపోతావో నిర్ణయించుకో? అంటూ టీచర్లను కొన్ని ఉపాధ్యాయ సంఘాలు రెచ్చగొట్టాయి. కొందరు సెలవులు పెట్టుకోగా, మరికొందరు ముందస్తు ప్రయాణ ఏర్పాట్లు కూడా చేసుకున్నారు. కార్లు, బస్సులను బుక్ చేసుకున్నారు. ఇక ఉద్యమం ఆగదు. చర్చలకు వెళ్లబోమని తెగేసి చెప్పారు. తీరా ఒకరోజు ముందు వాయిదా వేయడంపై తీవ్రస్థాయిలో అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. హక్కుల సాధన సభను వాయిదావేయడంపై జేఏసీ నేతల్లోనూ భిన్నాభిప్రాయాలున్నాయి. జేఏసీ అత్యవసర సమావేశంలో ఈ విభేదాలు బట్టబయలయ్యాయి. ఉద్యమాన్ని కొనసాగించాలని కొందరు పట్టుబట్టారు. ఇక చర్చలకు కొందరిని మాత్రమే తీసుకెళ్లారు. సభ్య సంఘాలైన తమకు ఎందుకు సమాచారమివ్వలేదంటూ ఓ ఉపాధ్యాయ సంఘం నేత జేఏసీ నాయకత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్రంలో 13 లక్షల ఉద్యోగ, పెన్షనర్లు ఉన్నారు. వారి ఆశలను వమ్ముచేసే నిర్ణయం తీసుకోవద్దని ఓ మహిళా నేత నాయకత్వాన్ని అభ్యర్థించారు.ఇప్పటికే మూడుసార్లు 'చలో హైదరాబాద్'కు పిలుపునిచ్చి మూడు సార్లు వాయిదా వేసుకున్నామని, ఇక మనల్ని ఉద్యోగులు నమ్మరన్న విషయాన్ని గమనంలో ఉంచుకోవాలని మరో నేత హెచ్చరించారు. క్షేత్రస్థాయి ఉద్యోగుల నుంచి తీవ్ర ఒత్తిడి వస్తున్నదని, వాట్సాప్‌లో చిన్నపాటి యుద్ధమే జరుగుతున్నదని, మన పరిస్థితి 64 డిమాండ్ల నుంచి నాలుగు డిమాండ్లకు వచ్చిందని, ఒకటికి పదిసార్లు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని మరో నేత జేఏసీ నాయకత్వాన్ని కోరారు. ఉద్యోగులు, పెన్షనర్లు ఉద్యమానికి సిద్ధంగా ఉన్నారని, రాజకీయ నిర్ణయం కాకుండా అధికారుల నిర్ణయాన్ని నమ్మితే ఎలా? అని, సీఎస్ ఇచ్చే హామీ అమలువుతుందా? ఇప్పుడున్న సీఎస్ రేపు వెళ్లిపోతే మన సంగతేంది అంటూ అన్ని వర్గాల నుంచి ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. ఎంప్లాయీస్ జేఏసీలోని ఐదు సంఘాల ప్రతినిధులు సభ వాయిదాకు ఒప్పుకోలేదని సమాచారం. ఇదే విషయాన్ని జేఏసీ నాయకత్వానికి వారు తెగేసి చెప్పగా.. తీవ్రస్వరంతో ఇతర నేతలు హెచ్చరించినట్టు సమాచారం. 'మీరేమైనా మొనగాళ్లా.. పీకుడుగాళ్లా.. మీరెంత? మీ సభ్యత్వమెంత? అంటూ గొంతునొక్కినట్టు సమాచారం. కావాలంటే మీరే సభ పెట్టండి.. మేం డబ్బులు కట్టి గ్రౌండ్ ఇప్పిస్తాం. భోజనాలు పెట్టిస్తాం. ఎంత మందిని తీసుకొస్తారో చూసుకుందాం?మేమే ఇరగదీస్తున్నాం.. పొడుస్తున్నాం అనుకుంటే పొరపాటు. రాతపూర్వక హామీకి ఒప్పుకోమంటే ఎట్లా? మిమ్మల్ని భుజానికెత్తుకుని చెప్పాల్నా ఏంది? అంటూ కస్సుమన్నట్టు విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది. జేఏసీ నేతలను సర్కార్ చర్చలకు పిలువలేదని జేఏసీ నేతలే ఎగేసుకొనిపోయారని సమాచారం. సర్కార్ వద్ద మార్కులు కొట్టేయాలన్న తాపత్రయంతో ప్రభుత్వం చర్చలకు పిలువకున్నా, హక్కుల సాధన సభకు అనుమతి కోసం సీఎస్ వద్దకు వెళ్లామంటూ తోడ్కొని వెళ్లి తీరా చర్చలంటూ ప్రస్తావించినట్టు జేఏసీ నేతల్లోనే ప్రచారం జరుగుతున్నది. కొందరు జేఏసీ నేతలను సర్కార్ పెద్దలు భయపెట్టారని, దీంతోనే చర్చలంటూ వెళ్లి సభను వాయిదా వేయించుకున్నట్టు కొందరు జేఏసీ నేతలు అభిప్రాయపడుతున్నారు.

డీప్‌ఫేక్ వీడియోలపై విచారణ చేపట్టండి..

- మహిళా ఎమ్మెల్యేలతో దురుసుగా ప్రవర్తించిన వారిపై చర్యలు తీసుకోండి
- డీజీపీ ఆఫీసులో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల ఫిర్యాదు



హైదరాబాద్, సెప్టెంబర్ 09: అసెంబ్లీ సమావేశాల సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధుల ప్రతిష్టను దిగజార్చేందుకు సామాజిక మాధ్యమాల్లో మార్ఫింగ్, డీప్‌ఫేక్ ఏఐ వీడియోలు, ఫొటోలు తయారుచేసి, ప్రచారం చేస్తున్నారని బీఆర్ఎస్ ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వికృత ప్రచారంపై తక్షణమే విచారణ జరిపి, బాధ్యులపై కఠిన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ డీజీపీ ఆఫీసులో లా అండ్ ఆర్డర్ డీజీ మహేశ్ భగవత్‌కు శాసనమండలి విపక్షనేత మధుసూదనాచారి, ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి ఫిర్యాదు చేశారు. రెండ్రోజుల క్రితం తెలంగాణ శాసనసభ ఎదుట బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులపై జరిగిన భౌతిక దాడులు, దౌర్జన్యాల ఘటన నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే ఈ కుట్ర పన్నుతున్నారని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు.ఘటనపై జవాబుదారీతనం వహించకుండా, తమ నేతలపైనే దుష్ప్రచారం చేసేందుకు డిజిటల్ కంటెంట్‌ను సృష్టిస్తున్నారని తెలిపారు. దీంతోపాటు బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపట్ల అసభ్యంగా ప్రవర్తించి అడ్డుకున్న పోలీసులపై తక్షణం చర్యలు తీసుకోవాలని మహేశ్ భగవత్‌ను కోరారు. కేసీఆర్ చావాలంటూ వికృతంగా మాట్లాడిన కాంగ్రెస్ ఎమ్మెల్యే వీ శంకర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని, ఆయనపై ఇప్పటికే బీఆర్ఎస్ నేతలు ఫిర్యాదులు చేసినా కేసు ఫైల్ చేయడం లేదని, ఎఫ్ఐఆర్‌లు నమోదు కావడం లేదని డీజీ దృష్టికి తీసుకొచ్చారు. కేసీఆర్ నివాసంపై దాడికి దిగిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, విప్‌లు, కార్యకర్తలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. వాస్తవాలను పరిశీలించి చర్యలు తీసుకుంటామని మహేశ్ భగవత్ హామీ ఇచ్చినట్టు బీఆర్ఎస్ నేతలు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులను లక్ష్యంగా చేసుకొని జరిగిన దాడి నుంచి దృష్టి మరల్చేందుకే సోషల్ మీడియాలో ఫేక్ వీడియోలు సర్క్యులేట్ చేస్తున్నారని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. డీజీపీ ఆఫీసు నుంచి వచ్చిన అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. సోషల్ మీడియా, వివిధ డిజిటల్ వేదికల్లో మార్ఫింగ్ చేసిన తప్పుడు, ఏఐ చిత్రాలు, దుష్ప్రచార కంటెంట్‌ను విస్తృతంగా ప్రచారం చేస్తున్నారని తెలిపారు. కేసీఆర్ చావుకోరిన వీర్లపల్లి శంకర్‌పై పోలీసులు వెంటనే కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మహిళ నాయకురాళ్లతో వ్యవహరించిన తీరు గర్హనీయమన్నారు. బాధ్యులైన పోలీసులు, అధికారులపై కేసు నమోదు చేయాలన్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్లో ఫిర్యాదు చేస్తే ఇప్పటివరకు కేసు నమోదు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాసమస్యలపై చర్చించాల్సిన సభలో ప్రతి పక్షం లేకుండా తమనుసస్పెండ్‌చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

బలగం TV BALAGAM

balagamtv100@gmail.com

(మొదటిపేజీ తరువాయి)

బ్యాంక్ ఖాతాదారులకు అలర్ట్..

చెక్కుల క్లియరెన్స్, రుణ సంబంధిత పనులు వంటివి సెప్టెంబర్ 11 లోపే పూర్తి చేసుకోవడం మంచిది. అయితే ఏటీఎంలు, ఇంటర్నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, యూపీఐ వంటి డిజిటల్ సేవలు యథావిధిగా పనిచేస్తాయని బ్యాంకులు తెలిపాయి. అయినప్పటికీ కొన్ని ఏటీఎం కేంద్రాల్లో నగదు కొరత ఏర్పడే అవకాశం లేకపోలేదు.

ప్రశ్నలకు బదులివ్వలేకనే సస్పెన్షన్

బీఆర్ఎస్ పార్టీ రెట్టింపు ఉత్సాహంతో పోరాడుతుందని తేల్చిచెప్పారు. అధికారం శాశ్వతం కాదని, నియంతృత్వ వైఖరితో ఎకువ కాలం ప్రజాస్వామ్యాన్ని బందీ చేయలేరని హెచ్చరించారు.గతంలో తనకు హిట్లర్ ఆదర్శమని స్వయంగా చెప్పుకున్న రేవంత్‌రెడ్డి, నేడు అదే తరహా నియంతృత్వ పోకడలతో ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి నిరంకుశ పాలకులు చరిత్ర ఇచ్చే తీర్పు నుంచి తప్పించుకోలేరని హెచ్చరించారు. తెలంగాణ సాధించిన కేసీఆర్‌పై కాంగ్రెస్ నేతల వ్యక్తిగత దూషణలు, రాజకీయ కక్షసాధింపు చర్యలను రాష్ట్ర ప్రజలు అత్యంత నిశితంగా గమనిస్తున్నారని తెలిపారు. ప్రజాస్వామ్యంలో అంతిమ న్యాయమూర్తులు ప్రజలేనని, సరైన సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి కర్రుకాల్చి వాత పెడతారని హరీశ్‌రావు హెచ్చరించారు. ప్రజలకిచ్చిన హామీలు, లేవనెత్తిన ప్రశ్నలపై ప్రభుత్వం దాటవేత ధోరణి వీడి స్పష్టమైన సమాధానం చెప్పేంతవరకు బీఆర్ఎస్ వెనకితగ్గే ప్రసక్తేలేదని తేల్చిచెప్పారు. పాలకులలో నియంతృత్వం ఎంతగా ముదిరితే, ప్రజల నుంచి తిరుగుబాటు అంత బలంగా పెల్లుబుకుతుందన్న నిజాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పటికైనా గుర్తుంచుకోవాలని హితవు చెప్పారు.

ఏఐ ఫొటోలు వాడిన వారిపై చర్యలు

రూపొందించిన ఫేక్ ఫొటోలు, వీడియోలను ఉపయోగిస్తున్నాయని ధ్వజమెత్తారు.ఈ నకిలీ ఫొటోలపై సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నామని, వాటిని రూపొందిం చిన, ప్రచారం చేసిన వ్యక్తులతో పాటు వాటిని ఉద్దేశపూర్వకంగా ప్రసా రం చేసిన మీడియా సంస్థలపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని కేటీఆర్ హెచ్చరించారు. ఏఐ ద్వారా రూపొం దించిన ఫొటోలు, వీడియోలను నిజమైనవిగా ప్రచారం చేయడం ద్వారా ప్రజలను తప్పు దోవ పట్టించే ప్రయత్నాలను బీఆర్ఎస్ సహించబోదని ఆయన స్పష్టం చేశారు. నకిలీ చిత్రాలు, కల్పిత కథనాలు ప్రచారం చేయడం ద్వారా అసలు విషయాన్ని ప కదారి పట్టించే ప్రయత్నం జరుగుతున్నదని విమర్శించారు. 'దొంగే దొంగ.. దొంగ అని అరిచినట్టుగా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తున్నది' అని ఆయన విమర్శించారు.

అసెంబ్లీ సాక్షిగా సీఎం అబద్ధాలు..

ఎవరైనా చూస్తే ఇది నిజమే అనుకుంటారు. కానీ, వాస్తవాల కోసం ఎక్స్ ఖాతాను పరిశీలించగా ఆ ఖాతాను సీఎం ప్రకటన తర్వాత నిలిపివేశారు. ఆఖాతాలో ఉన్న అంశాలను పరిశీలిస్తే పకా కాంగ్రెస్ స్పాన్సర్ అకౌంట్‌గా తెలిసిపోతున్నది. పేరుకు బీఆర్ఎస్ అని పెట్టి దాంట్లో అన్ని బీఆర్ఎస్‌కు వ్యతిరేకమైన పోస్టులు మాత్రమే చేశారు.

బీఆర్ఎస్ సభ్యులపై సస్పెన్షన్ వేటు

బదులుగా ప్రతిపక్షం గొంతునొక్కిందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ప్రజాసమస్యలపై ప్రతిపక్ష సభ్యులు లెవనెత్తే ప్రశ్నలకు బదులివ్వడం చేతగాక అధికార కాంగ్రెస్ తోకముడిచిందని విశ్లేషకులు విమర్శిస్తున్నారు. ప్రతిపక్షం కోరినన్ని రోజులు సభ నడుపేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పిన సర్కార్ ఆచరణలో మాత్రం పలాయనం చిత్తగించిందని వ్యాఖ్యానిస్తున్నారు. ప్రశ్నిస్తే సస్పెండ్ చేయడం.. ఇదేనా ప్రజాస్వామ్యం? ప్రజాపాలన? అని నిలదీస్తున్నారు.

హామీలు నెరవేర్చని సర్కార్ గద్దె దిగాలి..



- ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు డబ్బులులేవా?
- నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి
- నాగర్‌కర్నూల్‌లో బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 9 : అధికారంలోకి వచ్చి మూడేండ్లు కావస్తున్నా విద్యార్థులు, యువత, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి డిమాండ్ చేశారు. విద్యాశాఖను తన వద్దే పెట్టుకొని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్యా వ్యవస్థను భ్రష్టుపట్టించారని మండిపడ్డారు. నిరుద్యోగులను మోసం చేశారని, విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. యువతను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ వెయ్యి రోజుల దగాపై బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో విద్యార్థులు, నిరుద్యోగులు, యువత పోరుబాట నిర్వహించారు. ఈ సందర్భంగా పాత మార్కెట్ నుంచి ప్లకార్డులతో భారీ ర్యాలీ నిర్వహించారు.బస్‌స్టాండ్ నుంచి శ్రీపురం చౌరస్తా మీదుగా అంబేద్కర్ కూడలిలో ధర్నా చేపట్టారు. అనంతరం బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి మర్రి జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ.. లక్ష కోట్లతో మూసీనదిని సుందరీకరణ చేసేందుకు పూనుకున్న రేవంత్ సర్కార్ విద్యార్థులకు 12 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఇవ్వలేకపోతున్నదని ఎద్దేవా చేశారు. పదోతరగతి పాసైతే రూ.10 వేలు, ఇంటర్ పాసైతే రూ.20 వేలు, డిగ్రీ పాసైతే రూ.30 వేలు పారితోషికం ఇస్తామన్న హామీ ఎక్కడ పోయిందని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీని రానీయొద్దనే కుట్రలో భాగంగానే అసెంబ్లీలో ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్నారని ఆరోపించారు. మహిళా ప్రజాప్రతినిధులు అని చూడకుండా వారిని మగ పోలీస్ అధికారులు నెట్టడం, మహిళా ఎమ్మెల్యేల చీరపట్టి లాగడం వంటి చర్యలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.

గొంతు నొక్కేందుకే సస్పెన్షన్



- సభా సమయం వృథా చేస్తున్న సర్కార్
- ఎమ్మెల్యే కే మాణిక్ రావు

హైదరాబాద్, సెప్టెంబర్ 09: శాసనసభలో ప్రశ్నించేవారి గొంతునొక్కేందుకే సర్కార్ బీఆర్ఎస్ సభ్యులపై సస్పెన్షన్ విధించిందని ఎమ్మెల్యే కే మాణిక్‌రావు మండిపడ్డారు. బుధవారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యలు ప్రస్తావనకు రాకుండా ఉండేందుకే సీఎం రేవంత్ పోలీసు బలగాలతో విపక్ష ఎమ్మెల్యేలపై దాడి చేయించారని ధ్వజమెత్తారు. మూడు రోజుల పాటు సభా సమయాన్ని వృథా చేసింది పాలకపక్షమేనని మండిపడ్డారు. కేసీఆర్ ఇంటిపై దాడి చేసే హక్కు కాంగ్రెస్ నేతలకు ఎవరిచ్చారని, దళిత కార్డు వాడుకుంటూ బీఆర్ఎస్‌పై బురదజల్లుతున్నారని విమర్శించారు. సర్కార్‌కు ప్రజలు బుద్ధి చెప్పే రోజు దగ్గర్లోనే ఉన్నదని చెప్పారు.

ఉద్యోగుల సభ తాత్కాలిక వాయిదా

- వెల్లడించిన ఎంప్లాయిస్ జేఏసీ
- అసెంబ్లీ నేపథ్యంలో వెనక్కి?

మూడు అంశాలపై లిఖిత పూర్వక హామీ: 18న చర్చలు

- ఆ తర్వాత పరిష్కరించకపోతే సమరమే: జేఏసీ నేతలు



హైదరాబాద్, సెప్టెంబర్ 09: రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం గురువారం తలపెట్టిన ఉద్యోగుల హక్కుల సాధన సభ తాత్కాలికంగా వాయిదాపడింది. జేఏసీ నేతలతో చర్చలు జరిపిన సర్కార్ మూడు అంశాలపై లిఖిత పూర్వకమైన హామీనిచ్చింది. పీఆర్సీ కమిటీ నివేదికను త్వరితగతిన పూర్తిచేసి ప్రభుత్వానికి సమర్పించాలని కోరుతూ పీఆర్సీ కమిషన్ చైర్మన్‌కు స్వయంగా సీఎస్ లేఖ రాయాలని నిర్ణయించింది. సీపీఎస్‌పై సమగ్ర అధ్యయనానికి పీఆర్సీ నిపుణులు, ప్రభుత్వ అధికారులు, ఉద్యోగ సంఘాల సభ్యులతో ప్రత్యేక కమిటీ వేయాలని భావిస్తున్నది.వీటితో పాటు డీఏలు, పెండింగ్ బిల్లులపై చర్చించేందుకు జేఏసీ, ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో ఈ నెల 18న సమావేశం నిర్వహిస్తామని జీఏడీ స్పెషల్ సీఎస్ బీ మహేశ్ దత్ ఎక్కా బుధవారం పత్రికా ప్రకటనను విడుదల చేశారు. దీంతో జేఏసీ చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని వాయిదావేసింది. ఇది తాత్కాలిక వాయిదా మాత్రమేనని, ఈ నెల 18న ఎలాంటి పురోగతి లేకపోతే ఉద్యమానికి సిద్ధమవుతామని జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు ప్రకటించారు. బుధవారం నాంపల్లి టీఎన్జీవో భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సీఎస్ ఇచ్చిన రాతపూర్వక హామీతోనే విరమించినట్టు ప్రకటించారు. 18న సానుకూల నిర్ణయం రాకపోతే 19న జేఏసీ సమావేశాన్ని నిర్వహించి తదుపరి కార్యాచరణను ప్రకటిస్తామని తేల్చిచెప్పారు. ఉద్యోగుల జేఏసీ తలపెట్టిన హక్కుల సాధన సభకు హైకోర్టు అనుమతినిచ్చింది. ప్రభుత్వం అనుమతినివ్వకపోవడంతో జేఏసీ హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు సరూర్‌నగర్ స్టేడియంలో ధర్నాకు అనుమతినిచ్చింది. అయితే అసెంబ్లీ జరుగుతుండటం, ఉద్యోగులంతా సెలవులు పెట్టే పరిస్థితి లేకపోవడం, మరోవైపు సర్కార్ హామీనివ్వడంతో సభను వాయిదావేసినట్టు మారం జగదీశ్వర్ ఏలూరి శ్రీనివాసరావు ప్రకటించారు. జేఏసీ అడిషనల్ సెక్రటరీ జనరల్ పుల్గం దామోదర్‌రెడ్డి, కో చైర్మన్లు సీహెచ్ రవి, సదానందంగౌడ్, మధుసూదన్‌రెడ్డి, గౌతం కుమార్, కటకం రమేశ్, డిప్యూటీ సెక్రటరీ జనరల్ ఎస్ఎం హుస్సేనీ (ముజీబ్), బీ శ్యామ్, రాధాకృష్ణ, గండూరి వెంకటేశ్వర్లు, శ్రీనేష్‌కుమార్, ఎంబీ కృష్ణయాదవ్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వంతో జరిపిన చర్చలు సఫలమైనట్టు తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ వీ లచ్చిరెడ్డి తెలిపారు. ఉద్యోగుల సంకల్ప సభ ప్రభావంతోనే సర్కార్ చర్చలకు ఆహ్వానించిందని, పలు అంశాలపై సానుకూలంగా స్పందించిందని లచ్చిరెడ్డి చెప్పారు. బుధవారం సచివాలయ మీడియా సెంటర్‌లో మాట్లాడిన ఆయన ఉద్యోగులు హక్కుల సాధనకు ఐక్యంగా ముందుకు సాగుతామని ప్రకటించారు. జేఏసీ సెక్రటరీ జనరల్ వొడ్నాల రాజశేఖర్, రాములు, పాక రమేశ్, దర్శన్‌గౌడ్, కుమారస్వామి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌వి శిఖండి రాజకీయాలు

- ఎమ్మెల్యేలు సబితాఇంద్రారెడ్డి, సునీతాలక్ష్మారెడ్డి, కోవ లక్ష్మి



హైదరాబాద్, సెప్టెంబర్ 09: కాంగ్రెస్ సర్కార్ శిఖండి రాజకీయాలు చేస్తున్నదని బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు సబితాఇంద్రారెడ్డి, సునీతాలక్ష్మారెడ్డి, కోవ లక్ష్మి ధ్వజమెత్తారు. మగ ఎమ్మెల్యేల ముందు మహిళా కానిస్టేబుళ్లను, మహిళా ఎమ్మెల్యేల ముందు మగ పోలీసులను పెట్టి శిఖండి రాజకీయాలు చేస్తున్నారని ఆక్షేపించారు. అసెంబ్లీ సమావేశాల తొలిరోజు మగ పోలీసులు తమ ముగ్గురినీ తోసేశారని, దీంతో సునీతాలక్ష్మారెడ్డి కిందపడిపోయారని చెప్పారు.ఆమె చీర లాగారని, తన జుట్టు, మెడపట్టుకొని ఈడ్చారని సబిత ఆరోపించారు. ఆ ఘటనలో తమ కు గాయాలయ్యాయని తెలిపారు. పక్కన ఉన్న తమను మగ పోలీసులు వచ్చి తోసేశార ని, వెనుక తమ పార్టీ ఎమ్మెల్యేలు లేకపోతే తాము వెల్లకిలా పడిపోయేవాళ్లమని పేర్కొన్నారు. కానీ, మంత్రి సీతక్క మాత్రం తమపైనే ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. మహిళా ప్రజాప్రతినిధులతో పోలీసులు వ్యవహరించిన తీరు తమ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నదని ఆందోళన వ్యక్తంచేశారు.తమ పై దాడి జరిగిందన్న విషయం బయటకు వచ్చినప్పటికీ ప్రభుత్వం సభలో ప్రకటన చేయకపోవడం బాధాకరమని చెప్పారు. అసెంబ్లీ లాబీలో బుధవారం మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ.. సోమవారం అసెంబ్లీ బయట తమకు జరిగిన చేదు అనుభవాలను వెల్లడించారు. సునీతాలక్ష్మారెడ్డి కిందపడిపోయిన తర్వాత కూడా ఆమెను తొకార ని సబిత ఆరోపించారు. మహిళా కానిస్టేబుళ్ల ను మగ పోలీసుల మధ్య ఉంచడం ఏమిటని ప్రశ్నించారు. వారు ఆడబిడ్డలు కారా? వారికి కుటుంబాలు లేవా? వారిని మగవాళ్ల మధ్య లో ఎందుకు పెట్టాలి? అని నిలదీశారు.కానీ, ఇప్పుడు మహిళా కానిస్టేబుళ్లకు ఇబ్బంది అయిందని ఆక్షేపించారు. దుస్తులు మార్చుకొని వస్తే లోపలికి అనుమతి ఇస్తామంటే ఎల్పీ ఆఫీస్‌లో తమ సభ్యులు మార్చుకొని వచ్చేవారని చెప్పారు. కానీ, మహిళా కానిస్టేబుళ్లను ముందు పెట్టి బట్టలు మార్చుకోండి? అంటే ఎలా అని ప్రశ్నించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దళితుల ఆత్మగౌరవం అంటున్నారని, మరి మహిళలకు ఆత్మగౌరవం లేదా? అని ప్రశ్నించారు. తమపై ఏమీ జరుగకపోతే సభలో తమకు మాట్లాడే అవకాశం ఎందుకు ఇవ్వడం లేదని నిలదీశారు.

దళితబంధు కేసీఆర్ చలవే



- తెలంగాణలో దళితులను ఉప ముఖ్యమంత్రిని చేసింది బీఆర్ఎస్సే
- హైదరాబాద్‌లో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం పెట్టింది కేసీఆరే
- హామీలు, సమస్యలపై సభలో సమాధానం చెప్పలేకనే ఎదురుదాడి
- కేసీఆర్ ఇంటి ముట్టడికి కాంగ్రెస్ పార్టీ పిలుపునివ్వడం ఏం సంస్కృతి?
- నిండుసభలో కేసీఆర్ చావును కాంగ్రెస్ సభ్యుడు కోరడం తగునా?
- సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర, ఖమ్మం జడ్పీ మాజీ చైర్మన్ లింగాల

ఖమ్మం, సెప్టెంబర్ 9 : దళితుల అభ్యున్నతికి దళితబంధు అమలు చేసిన మహోన్నత వ్యక్తి కేసీఆర్ అని సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య కొనియాడారు. ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజుతో కలిసి బుధవారం ఖమ్మంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణలో దళితులను ఉప ముఖ్యమంత్రిని చేసింది కేసీఆర్ మాత్రమేనని, దళితులతో ఆయనకున్న అనుబంధాన్ని, ఆత్మీయతను ఎవరూ చెరిపివేయలేరని స్పష్టం చేశారు. కేసీఆర్ ఇంటిపై అల్లరిమూకలు కాంగ్రెస్ ముసుగులో దాడికి దిగడాన్ని తెలంగాణ సమాజం క్షమించదని చెప్పారు. దళితుల అభ్యున్నతికి దళితబంధు పేరుతో రూ.10 లక్షలు కేటాయించి వారిని వ్యాపారవేత్తలుగా మార్చి, ఆత్మగౌరవాన్ని పెంపొందించింది కేసీఆర్ హయాంలోనేనని గుర్తుచేశారు.తెలంగాణ సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టింది, సచివాలయం వద్ద 120 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించింది తెలంగాణ తొలి ముఖ్యమంత్రి అని తెలిపారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి తదితరులు కేసీఆర్ నివాసాన్ని ముట్టడించడానికి వెళితే కాంగ్రెస్ పార్టీ ఎలా సమర్థిస్తుందని మండిపడ్డారు. దళితులు అడుగిడిన ప్రాంతంలో శుద్ధి చేశారని కాంగ్రెస్ గోబెల్ ప్రచారం చేస్తున్నదని, దాడికి వెళ్లిన నర్సారెడ్డి దళితుడా అని ప్రశ్నించారు. వెయ్యి రోజుల విఫల పాలనను విపక్ష సభ్యులు సభలో ఎండగడుతారన్న భయంతోనే ప్రభుత్వం ఎదురుదాడి చేస్తున్నదని ఆరోపించారు.కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనావైఫల్యంపై ఈ నెల 2 నుంచి వారం రోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వాన్ని నిలదీయడంపై ప్రజల్లో అపూర్వ మద్దతు లభించిన నేపథ్యంలో కాంగ్రెస్‌కు భయం పట్టుకున్నదని తెలిపారు. సభలో ప్రతిపక్ష సభ్యులకు సమాధానం చెప్పే ధైర్యంలేక ఎదురుదాడి చేస్తున్నదని మండిపడ్డారు. ప్రజా సమస్యలు, హామీలపై బీఆర్ఎస్ నుంచి ఎదురయ్యే ప్రశ్నలకు సభలో సమాధానం చెప్పలేకనే గౌరవ శాసనసభను కాంగ్రెస్ ప్రభుత్వం కౌరవసభగా మార్చిందని విమర్శించారు. శాసనసభలో ప్రజా సమస్యలతోపాటు రుణమాఫీ, ఫీజు బకాయిలు, ఉపకార వేతనాలు, సీతారామ ప్రాజెక్టు వంటి అనేక అంశాలపై చర్చ జరుగుతుందని రాష్ట్ర ప్రజలు భావించారని పేర్కొన్నారు.

ప్రైవేట్ దవాఖానల దోపిడీని అరికట్టాలి : విజయశాంతి



హైదరాబాద్, సెప్టెంబర్ 09: రాష్ట్రంలో ప్రైవేట్ దవాఖానల దోపిడీని నియంత్రించాలని ఎమ్మెల్సీ విజయశాంతి డిమాండ్ చేశారు. బుధవారం శాసనమండలిలో ఆమె మా ట్లాడుతూ.. ప్రిక్రిప్షన్ నుంచి ఆపరేషన్ వరకు రోగులను పీల్చి పిప్పిచేస్తున్నారని మండిపడ్డారు. అనుమతులకు విరుద్ధంగా దవాఖానలను నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. మంత్రి దామోదర రాజ నర్సింహ స్పందించి టాస్క్‌ఫోర్స్ ద్వారా మోసాలను గుర్తించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సమస్యలు పరిష్కరించండి : శ్రీపాల్‌రెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్ 09: ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని టీచర్ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. పోలీసు అభ్యర్థుల వయో పరిమితి పెంచాలని కోరారు. పీఆర్సీ, సీపీఎస్ రద్దు, పెండింగ్ డీఏల విడుదల వంటి సమస్యలు పరిష్కరించాలని కోరారు.బుధవారం అసెంబ్లీలో సహచర ఎమ్మెల్సీలు ప్రొఫెసర్ కోదండరాం, అద్దంకి దయాకర్‌తో కలిసి సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి పలు అంశాలపై వినతిపత్రాన్ని సమర్పించారు. అసెంబ్లీ సమావేశాల తర్వాత జేఏసీ నేతలతో సమావేశం ఏర్పాటు చేస్తామని సీఎం హామీ ఇచ్చినట్టు శ్రీపాల్‌రెడ్డి తెలిపారు. పోలీసు రిక్రూట్‌మెంట్ అభ్యర్థులవయో పరిమితి పెంచాలని కోరారు. జనరల్ అభ్యర్థులకు 32, ఎస్సీ,ఎస్టీలకు37ఏండ్లకుపెంచాలనికోరగాఅధికారులకు ఆదేశాలిచ్చారు.

ఎన్‌హెచ్ఆర్సీ నోటీసులు!

హైదరాబాద్, సెప్టెంబర్ 09: మాజీ మంత్రి హరీశ్‌రావుపై చేతబడి, ఆరోపణలకు సంబంధించి దాఖలైన ఫిర్యాదును జాతీయ మానవ హకుల కమిషన్ తీవ్రంగా పరిగణించింది. ముఖ్యమంత్రి హోదాలో ఉన్న రేవంత్‌రెడ్డి, ప్రభుత్వ విప్‌లు, మంత్రులు, ఎమ్మెల్యేలు హరీశ్‌రావుపై చేతబడి ఆరోపణలు చేశారు. ఈ విషయంపై సభ్యసమాజానికి తప్పుడు సందేశం వెళ్తున్నదని హరీశ్‌రావు తరఫు న్యాయవాది కారుపోతుల రేవంత్ జాతీయ మానవహక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు.ఆగస్టు 4న ఫిర్యాదు చేసినా ఎఫ్ఐఆర్ నమోదు కాలేదని చెప్పారు. ఆగస్టు 17న డీజీపీకి సవివరమైన విన్నపాన్ని ఇచ్చినా దర్యాప్తు ప్రారంభించలేదని ఆరోపించారు. ఫిర్యాదులో పేర్కొన్న అంశాలపై తగిన చర్యలు తీసుకుని, లేఖ అందిన తేదీ నుంచి నాలుగు వారాల్లో యాక్షన్ టేకెన్ రిపోర్టు(ఏటీఆర్)ను కమిషన్‌కు సమర్పించాలని డీజీపీ సీవీ ఆనంద్‌ను ఆదేశించింది.

బలగం TV BALAGAM

balagamtv100@gmail.com

అమెరికాలో మధ్యంతర ఎన్నికలు.. ముగిసిన మరుక్షణమే వార్ క్లోజ్: ట్రంప్

సంపాదకీయం

అమెరికా, ఇరాన్ దేశాల మధ్య యుద్ధంపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. త్వరలో జరగబోయే అమెరికా మధ్యంతర ఎన్నికలు ముగిసిన మరుక్షణమే ఇరాన్‌తో నడుస్తున్న ఈ ఘర్షణలు పూర్తిగా ఆగిపోతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. డల్లాస్‌లో జరగనున్న రిపబ్లికన్ పార్టీ ఎన్నికల ప్రచార కార్యక్రమానికి బయలుదేరే ముందు వైట్ హౌస్ వేదికగా విలేకరులతో మాట్లాడిన ట్రంప్, వాషింగ్టన్‌లో రాజకీయ అధికారంలో మార్పు వస్తుందనే ఆశతోనే ఇరాన్ ఈ యుద్ధాన్ని సాగదీస్తోందని ఆరోపించారు.అమెరికా ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసేందుకు టెహ్రాన్ తీవ్రంగా ప్రయత్నిస్తోందని ట్రంప్ విమర్శించారు. తమ వైఖరితో అమెరికా ఓటర్లను గందరగోళానికి గురిచేసి, వాషింగ్టన్‌లో ఒక బలహీనమైన ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడమే ఇరాన్ ప్రధాన వ్యూహమని పేర్కొన్నారు. అక్కడ బలహీనమైన పాలకులు ఉంటే, తమను ఎవరూ అడ్డుకోలేరని, సులువుగా అణుఆయుధాలను సమకూర్చుకోవచ్చని ఇరాన్ భావిస్తోందన్నారు. అయితే ఇరాన్ వద్ద శక్తివంతమైన ఆయుధాలు ఉంటే మొత్తం ప్రపంచానికే తీవ్ర ముప్పు వాటిల్లుతుందని, అటువంటి పరిస్థితిని తాను ఏమాత్రం రానివ్వనని తేల్చి చెప్పారు.యుద్ధాన్ని ఆపేందుకు ఏవైనా దౌత్యపరమైన చర్చలు జరుగుతాయా అని ప్రశ్నించగా, ట్రంప్ స్పష్టమైన సమాధానమిచ్చారు. ప్రస్తుతం ఇరాన్‌తో చర్చలు జరిపే ఆలోచన అమెరికాకు లేదని స్పష్టం చేశారు. ఒకప్పుడు తాము ఒప్పందానికి సిద్ధపడ్డామని, కానీ ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని చెప్పారు. అమెరికా సైనిక చర్యల ధాటికి ఇరాన్ ఆర్థిక, సైనిక వ్యవస్థలు పూర్తిగా అతలాకుతలమయ్యాయని, ఇప్పుడు ఆ దేశంలో మిగిలింది చాలా తక్కువేనని పేర్కొన్నారు. ఒకవేళ భవిష్యత్తులో చర్చలు జరిగినా, అది కేవలం అణు ఒప్పందానికే పరిమితం కాదని, గతంలో ఎన్నడూ లేని అనేక కఠిన నిబంధనలను టెహ్రాన్ ముందు ఉంచుతామని స్పష్టం చేశారు. మరొకవైపు పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో అమెరికా దళాలు తీవ్రస్థాయిలో దాడులు కొనసాగిస్తున్నాయి. ఇరాన్‌కు చెందిన చమురు రవాణా నౌకలు, ఇంధన నెట్‌వర్క్‌లను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తున్నట్లు ట్రంప్ స్వయంగా ధృవీకరించారు. గల్ఫ్ జలాల్లో ఇప్పటికే ఇరాన్‌కు చెందిన దాదాపు తొమ్మిది భారీ చమురు ట్యాంకర్లను అమెరికా సైన్యం ధ్వంసం చేసిందని తెలిపారు. రాబోయే రోజుల్లో ఇటువంటి చర్యలు మరింత తీవ్రమవుతాయని ఆయన తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. అమెరికా సెంట్రల్ కమాండ్ విడుదల చేసిన ప్రకటన ప్రకారం, ఇరాన్ విప్లవాత్మక గార్డ్స్ తో సంబంధాలున్న ఐదు చమురు ట్యాంకర్లను అమెరికా దళాలు విజయవంతంగా ధ్వంసం చేశాయి. గత 48 గంటలుగా అమెరికా యుద్ధనౌకలపై ఇరాన్ వరుసగా క్షిపణి దాడులకు తెగబడటంతో, దానికి ప్రతిచర్యగా ఈ వైమానిక దాడులు నిర్వహించారు. ఓమన్ గల్ఫ్‌లోని నాలుగు ముడి చమురు నౌకలతో పాటు, పర్షియన్ గల్ఫ్‌లోని ఖార్గ్ ఐలాండ్ సమీపంలో ఉన్న మరొక నౌకను అమెరికా క్షిపణులు ధ్వంసం చేశాయి. దాడికి ముందే నౌకలోని సిబ్బందిని సురక్షితంగా బయటకు పంపినట్లు, ఈ ఘర్షణల్లో తమ దళాలకు ఎటువంటి నష్టం వాటిల్లలేదని అమెరికా సైన్యం ప్రకటించింది. అమెరికా దాడులకు నిరసనగా ఇరాన్ కూడా తీవ్రస్థాయిలోనే స్పందించింది. జోర్డాన్‌లోని 'మువఫ్ఫాక్ సాల్టీ' వైమానిక స్థావరంపై టెహ్రాన్ బలగాలు క్షిపణులతో విరుచుకుపడ్డాయి. ఈ ఎయిర్ బేస్‌ను అమెరికా దళాలు తమ సైనిక కార్యకలాపాల కోసం ఉపయోగిస్తుండటంతో, దీనిని ప్రధాన లక్ష్యంగా చేసుకుని ఇరాన్ దాడులు జరిపింది. రెండు దేశాల మధ్య తలెత్తిన ఈ యుద్ధ వాతావరణం



రాబోయే రోజుల్లో ఏ మలుపు తిరుగుతుందోనని అంతర్జాతీయ సమాజం తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది.

లంచాల స్వీకరణకు రహస్య కోడ్‌లు..

బీహార్‌లో అధికారుల నిర్వాకం



పాట్నా, సెప్టెంబర్ 9 : బీహార్‌లోని పలు ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయాల్లోని లంచగొండి ఉద్యోగులు, అధికారులు లంచాల స్వీకరణకు కొత్త కోడ్‌లను వాడుతున్నారు. ఫోన్‌లో, నేరుగా లంచం అడుగరు. దానికి బదులుగా ఏక్ బోరా చావల్ (ఒక బస్తా బియ్యం) , ఏక్ పేటీ (ఒక పెట్టె), తేల్ పానీ (నూనె, నీరు) లాంటి కోడ్ పదాలను వాడుతున్నారు.ఒక దొర్జన్యం కేసులో పోలీస్‌స్టేషన్ రికార్డుల్లో తన కుమారుడి పేరు తొలగించడానికి పోలీసులు ఏక్ బోరా చావల్ (రూ.లక్ష) డిమాండ్ చేశారని ఒక బాధితుడి తల్లి తెలిపింది. ఇటీవలే రెవెన్యూ, భూ సంస్కరణల శాఖ అధికారి కాంచన్ కుమారిని విజిలెన్స్ అరెస్ట్ చేసింది. రికార్డుల్లోని వివరాలను మార్చడానికి ఆమె ఒకరి నుంచి వాషింగ్ మెషీన్, రెండు లక్షల నగదును తన పనిమనిషి ద్వారా లంచంగా తీసుకున్నట్లు అధికారులు గుర్తించి.. ఆమెపై చర్యలు తీసుకున్నారు.

PRC పై ప్రభుత్వం కీలక ఆదేశాలు,

హైదరాబాద్, సెప్టెంబర్ 09: ఉద్యోగుల దీర్ఘకాలిక అంశాల పైన ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పీఆర్సీతో పాటుగా పలు అంశాల పైన కార్యాచరణ ఫిక్స్ చేసింది. బకాయిల చెల్లింపు విషయంలోనూ స్పష్టత ఇచ్చింది. ప్రభుత్వ తాజా నిర్ణయాలతో ఈ రోజు ఉద్యోగ సంఘాలు నిర్వహించ తల పెట్టిన నిరసనను వాయిదా వేసుకున్నారు. కాగా.. సీపీఎస్ అంశం పైనా ప్రభుత్వం స్పందించింది. దీంతో.. ఉద్యోగుల ఆర్థిక పరమైన అంశాల పైన కీలక అడుగు పడింది. తెలంగాణ ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలు ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్న వేతన సవరణ సంఘం (పీఆర్సీ) నివేదికను తక్షణమే తెప్పించుకోవాలని నిర్ణయించింది. ఈ మేరకు రిపోర్టును త్వరగా అందజేయాలంటూ పీఆర్సీని ఆదేశించింది. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్(సీపీఎస్)పై అధ్యయానికి నిపుణుల కమిటీని ఏర్పాటు చేస్తామని వెల్లడించింది. అదే విధంగా పెండింగ్ లో ఉన్న కరువు భత్యాల(డీఏ)పై ఈ నెల 18న మరోసారి సమావేశాన్ని నిర్వహిస్తామని స్పష్టం చేసింది. దీంతో ఈ నెల 10న నిర్వహించతలపెట్టిన 'చలో హైదరాబాద్' నిరసన కార్యక్రమాన్ని విరమించుకుంటున్నామని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ (టీజీఈజేఏసీ) ప్రకటించింది. ఈ జేఏసీ నేతలతో పాటు లచ్చిరెడ్డి చైర్మన్‌గా గల తెలంగాణ ఉద్యోగుల జేఏసీ (టీజీఈజేఏసీ) నాయకులతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. పలు కీలక అంశాల పైన ఈ సమావేశంలో ఒక నిర్ణయానికి వచ్చారు. పీఆర్సీ అమలు, పెండింగ్‌లో ఉన్న 6 కరువు భత్యాల(డీఏ) విడుదల, ఉద్యోగులు, పెన్షనర్లకు రావాల్సిన రూ.10 వేల కోట్ల బకాయిల విడుదల, సీపీఎస్ ఉపసంహరణ, నూతన వైద్య బీమా పథకాన్ని సమర్థంగా అమలు చేయడం, ఇతర పెండింగ్ సమస్యలపై సమావేశంలో



చర్చ జరిగింది. సీపీఎస్ రద్దు, పాత పెన్షన్ విధాన పునరుద్ధరణపై అధ్యయనానికి ప్రభుత్వం నిపుణుల కమిటీని ఏర్పాటు చేయడానికి అంగీకరించింది. పీఆర్సీ సభ్యులు, అధికారులు, ఉద్యోగ సంఘాల నేతలతో నిపుణుల కమిటీని ఏర్పాటు చేస్తామని చెప్పింది.. తర్వాత 3 నెలల్లో దీనిపై నివేదిక ఇచ్చేలా చర్చ జరిగింది. ఒకవేళ 18న డీఏలపై ప్రభుత్వం నుంచి సానుకూల నిర్ణయం రానట్లయితే, 19న జేఏసీ అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసుకుని తదుపరి కార్యాచరణ కార్యక్రమాన్ని ప్రకటిస్తామని టీజీఈజేఏసీ ప్రకటించింది. ప్రభుత్వం నుంచి సానుకూలత రావటంతో ఈ రోజు (గురువారం) తలపెట్టిన ఆందోళన కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు సంఘాల నేతలు ప్రకటించారు.

ఏఐతో మానవాళి అంతం?



- ఎలాంటి భద్రతా చర్యలు లేకుండా సూపర్‌హ్యూమన్‌ను సృష్టిస్తున్న ల్యాబ్‌లు
- ఏఐ పరిశోధకుడు జాకబ్ కాక్సన్ సంచలన వ్యాఖ్యలు
- ఆంత్రోపిక్‌కు రాజీనామా

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 09: గత మూడేండ్లుగా ఓపెన్ ఏఐ, ఆంత్రోపిక్ సంస్థల్లో ప్రీట్రైనింగ్ పరిశోధన నిర్వహించిన ఒక ఏఐ పరిశోధకుడు, అత్యంత శక్తివంతమైన ఏఐ వ్యవస్థలను అభివృద్ధి చేసే పోటీ ప్రమాదకరమైన స్థాయికి చేరుకుంటున్నదని హెచ్చరిస్తూ ఆంత్రోపిక్ సంస్థకు రాజీనామా చేశారు. జాకబ్ కాక్సన్ సెప్టెంబర్ 9న 'ఎక్స్'లో ఒక పోస్టు ద్వారా తన రాజీనామాను ప్రకటించారు. తాను ఓపెన్ ఏఐ, ఆంత్రోపిక్ రెండు సంస్థల్లోనూ పనిచేశానని పేర్కొంటూ, మరింత సామర్థ్యం కలిగిన ఏఐ వ్యవస్థలను అభివృద్ధి చేయడంలో ఈ సంస్థలు బాధ్యతాయుతంగా వ్యవహరించడం లేదని ఆరోపించారు.ఆయన వ్యాఖ్యలు ఆన్‌లైన్‌లో విస్తృత చర్చకు దారితీశాయి. "ఈ రెండు సంస్థలు స్వయంగా అభివృద్ధి చెందగల సూపర్ ఇంటెలిజెన్స్ వైపు వేగంగా పరుగులు తీస్తూ, మన జీవితాలను పణంగా పెడుతున్నాయి" అని కాక్సన్ తెలిపారు. అత్యాధునిక ఏఐ వ్యవస్థల సామర్థ్యాలను ప్రజలు తక్కువగా అంచనా వేయకూడదని హెచ్చరించారు. భవిష్యత్తు ఏఐ వ్యవస్థలు సూపర్ హ్యూమన్ స్థాయికి చేరుకోవచ్చని, కంప్యూటర్ వ్యవస్థలను హ్యాక్ చేయడం, శాస్త్రీయ సాంకేతిక పురోగతిని వేగవంతం చేయడం, వాస్తవ ప్రపంచంలోని వనరులు, అధికారాన్ని పొందే అవకాశం ఉన్నదని ఆయన అన్నారు.అత్యాధునిక ఏఐని అభివృద్ధి చేస్తున్న కొందరు వ్యక్తులు, ఈ సాంకేతికత దశాబ్దంలోనే మానవాళికి అస్తిత్వపరమైన ముప్పుగా మారవచ్చని వ్యక్తిగతంగా విశ్వసిస్తున్నారని కూడా ఆయన పేర్కొన్నారు. కాక్సన్ అభిప్రాయం ప్రకారం ఓపెన్ ఏఐ, ఆంత్రోపిక్‌లో పరిస్థితులు వేర్వేరుగా ఉన్నాయి. ఓపెన్ ఏఐలోని కొంతమంది పరిశోధకులు తాను పేర్కొన్న నాగరికతకు సంబంధించిన ప్రమాద తీవ్రతను పూర్తిగా అర్థం చేసుకోలేదని, ఆంత్రోపిక్‌లోని పరిశోధకులు మాత్రం ప్రమాదాలను అర్థం చేసుకున్నప్పటికీ, మరో కంపెనీ లేదా దేశం ముందుకు వెళ్లిపోతుందనే ఆందోళనతో పోటీ నుంచి బయటపడలేకపోతున్నారని ఆరోపించారు. నియంత్రణలేని ఏఐ పోటీని నిరోధించేందుకు మరింత అంతర్జాతీయ సమన్వయం అవసరమని ఆయన పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా ఏఐ అభివృద్ధి పోటీని నివారించాలంటే, మోడళ్ల సామర్థ్యాలను మెరుగుపరచడాన్ని తాత్కాలికంగా పరిమితం చేయడం వంటి గణనీయమైన చర్యలు అవసరమని ఆయన సూచించారు.

సెక్యులర్ సోషల్ జస్టిస్ విక్టరీ

టీవీకే విజయ్-కాంగ్రెస్ కూటమికి పేరు ఖరారు

చెన్నై, సెప్టెంబర్ 9: తమిళనాట టీవీకే విజయ్-కాంగ్రెస్ పార్టీ కూటమికి పేరు ఖరారైంది. ఇక నుంచి తమ కూటమిని 'సెక్యులర్ సోషల్ జస్టిస్ విక్టరీ' పేరుతో పిలువబోతున్నట్టు కూటమిలోని ప్రధాన పార్టీల నాయకులు బుధవారం సంయుక్తంగా ప్రకటించారు.చెన్నైలోని టీవీకే ప్రధాన కార్యాలయంలో సీఎం విజయ్ సమక్షంలో జరిగిన సమావేశానికి వీసీకే, ఎండీఎంకే, కాంగ్రెస్, ఐయూఎంఎల్ పార్టీల నుంచి పలువురు నాయకులు హాజరు కాగా..కూటమి పేరును ప్రకటించారు. కూటమిలో భాగస్వామ్య పార్టీలైన వామపక్షాలు ఈ సమావేశానికి దూరంగా ఉన్నాయి.



హైదరాబాద్ బుల్లెట్ రైలు కారిడార్..

తెలంగాణా సర్కార్ కీలక అడుగు!

తెలంగాణా రాష్ట్రంలో రైల్వే ప్రగతికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాటలు వేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే హైదరాబాద్ నుండి హై స్పీడ్ రైల్ కారిడార్ ఏర్పాటుకు రైల్వే శాఖ గ్రీన్ సిగ్నల్ ఇవ్వగా తెలంగాణా ప్రభుత్వం ఆ దిశగా సన్నాహాలు చేపట్టింది. హైదరాబాద్ ను దక్షిణ భారత దేశంలోని ప్రధాన హైస్పీడ్ రైల్ కారిడార్ గా ఏర్పాటు చేయటానికి తెలంగాణా సర్కార్ కీలక అడుగు వేసింది. కేంద్ర బడ్జెట్లో ప్రకటించిన కొత్త హై స్పీడ్ ప్రాజెక్టులను వేగవంతం చేయడానికి రైల్వే బోర్డు నేషనల్ హై స్పీడ్ రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ కు బాధ్యతలను అప్పగించింది. ఈ ప్రాజెక్టులు పూర్తయితే దేశంలోని వివిధ ప్రాంతాలకు ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుంది. ముఖ్యంగా దక్షిణ భారతదేశంలో హైదరాబాద్ ముఖ్యమైన రవాణా కేంద్రంగా ఎదుగుతుంది. ఈ క్రమంలోనే హైదరాబాద్ రైల్ కారిడార్ ఏర్పాటులో భాగంగా శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపంలో బహదూర్ గూడ లో ఇంటిగ్రేటెడ్ మొబిలిటీ హబ్ ఏర్పాటు చేయడానికి భారీగా భూసేకరణ ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. మొత్తం 796.28 ఎకరాల భూమిని సేకరించడానికి రంగారెడ్డి జిల్లా రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ప్రాథమిక నోటిఫికేషన్ విడుదల చేశారు. శంషాబాద్లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో బహదూర్ గూడ గ్రామంలో సుమారు 650 ఎకరాల భూమిని బుల్లెట్ ట్రైన్ హబ్ కోసం గుర్తించారు. ఈ భూమి సర్వే నెంబర్లు 28 మరియు 62 లో ఉన్నాయి. ఇది ప్రభుత్వ యాజమాన్యంలోనిదే కావడంతో భూసేకరణ ప్రక్రియ సులభంగా సాగుతుందని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం రెవెన్యూ అధికారులు సరిహద్దుల గుర్తింపు పనులు చేపట్టారు. ఈ హబ్ హైదరాబాద్ నుంచి బెంగళూరు, చెన్నై, ముంబై కు ప్రతిపాదిత హై స్పీడ్ రైలు కారిడార్లకు కేంద్ర బిందువుగా పనిచేస్తుంది. హైదరాబాద్ చెన్నై, హైదరాబాద్ బెంగళూరు కారిడార్ల డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్స్ 2026 సెప్టెంబర్ నుంచి 2027 మార్చి మధ్య పూర్తయ్యే అవకాశం ఉంది ఇక హైదరాబాద్ ముంబై కారిడార్ డి పి ఆర్ ఆ తర్వాత ఆర్థిక సంవత్సరంలో తీసుకునే అవకాశం ఉంది. ఏది ఏమైనా ఈ హై స్పీడ్ రైలు కారిడార్ పనులను వేగవంతం చేయడానికి అధికారులు ప్రీ కన్స్ట్రక్షన్ పనులు కాంట్రాక్ట్ పత్రాల తయారీ వైపు కూడా దృష్టి సారిస్తున్నారు. ఈ చర్యలతో బుల్లెట్ ట్రైన్ హబ్ ఏర్పాటు మరింత వేగవంతంగా సాగుతుంది.

అమెరికాలో మధ్యంతర ఎన్నికల అనంతరం ఇరాన్ యుద్ధాన్ని ఆపుతుంది :

డొనాల్డ్ ట్రంప్

అమెరికా లో మధ్యంతర ఎన్నికలు ముగియగానే ఇరాన్ తో నెలకొన్న ఉద్రిక్తతలు సమసిపోతాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అమెరికా ఎన్నికలను ప్రభావితం చేసేందుకే టెహ్రాన్ ఈ పోరాటాన్ని ఉద్దేశపూర్వకంగా సాగదీస్తోందని ఆరోపించారు. బుధవారం రాత్రి డల్లాస్ పర్యటన నిమిత్తం ఎయిర్ ఫోర్స్ వన్ లో బయలుదేరే ముందు ఆయన విలేకరులతో మాట్లాడారు."ఎన్నికల తర్వాత ఈ పోరు తక్షణమే ముగియబోతోందని నేను భావిస్తున్నా" అని ట్రంప్ పేర్కొన్నారు. ఇందుకు గల కారణాన్ని వివరిస్తూ.. "వారు ఇక ఎంతమాత్రం నిలదొక్కుకోలేరు. అమెరికాలో ఒక బలహీనమైన ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చి, వారిని ప్రభావితం చేయడం ద్వారా అణ్వాయుధాన్ని సొంతం చేసుకోవాలని ఇరాన్ తీవ్రంగా ప్రయత్నిస్తోంది" అని వ్యాఖ్యానించారు. ఇరాన్ అణ్వాయుధాలను కలిగి ఉండటం యావత్ ప్రపంచానికే పెను ప్రమాదమని ఆయన ఈ సందర్భంగా మరోసారి హెచ్చరించారు. ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 100 డాలర్ల మార్కును దాటడానికి ఇరాన్‌తో కొనసాగుతున్న ఘర్షణలే ప్రధాన కారణమని ట్రంప్ ఆరోపించారు. ఎన్నికల అనంతరం చమురు, గ్యాసోలిన్ ధరలు భారీగా తగ్గుతాయని, గ్యాసోలిన్ ధరను గ్యాలన్‌కు 2 డాలర్ల కంటే తక్కువకు తీసుకువస్తామని ఆయన హామీ ఇచ్చారు. అయితే ఈ ధరల తగ్గుదల మధ్యంతర ఎన్నికలకు ముందే సాధ్యం కాకపోవచ్చని ఆయన అంగీకరించారు. ప్రస్తుతానికి ఇరాన్‌తో చర్చలు జరిపే యోచన లేదని, అయితే భవిష్యత్తులో ఆ అవకాశాన్ని పూర్తిగా కొట్టిపారేయలేమని ట్రంప్ స్పష్టంచేశారు."నిజానికి నేను మొదట ఒక ఒప్పందం చేసుకోవాలనుకున్నా, కానీ ఇప్పుడు



పరిస్థితులు చాలా ముందుకు వెళ్లాయి. ఆ దేశం ప్రస్తుతం అత్యంత బలహీన స్థితిలో ఉంది, అందుకే మేము చర్చల కోసం ఆత్రుత చూపడం లేదు" అన్నారు. కేవలం అణు ఒప్పందానికే పరిమితం కాకుండా అంతకంటే పెద్ద లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామని, రాబోయే రోజుల్లో మరిన్ని అంశాలు చర్చకు వస్తాయని తెలిపారు. గత ఏడు నెలలుగా కొనసాగుతున్న ఈ ఘర్షణల్లో భాగంగా హర్మూజ్ జలసంధి వద్ద జరిగిన దాడుల్లో అమెరికా దళాలు ఇరాన్‌కు చెందిన తొమ్మిది నౌకలను, ట్యాంకర్లను ధ్వంసం చేశాయని ట్రంప్ వెల్లడించారు. కాగా, అమెరికా మధ్యంతర ఎన్నికలు నవంబర్ 3న జరగనున్నాయి.

ఘనంగా కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు..



- కలెక్టర్ గరిమ అగ్రవాల్

బలగం టీవీ,రాజన్న సిరిసిల్ల:

శ్రీ కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.

శ్రీ కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పాల్గొని, కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. కాళోజీ తన రచనలు, కవిత్వం ద్వారా సామాజిక పరిస్థితులను ప్రతిబింబిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారన్నారు. తెలంగాణ భాష, యాస, సంస్కృతి పై కాళోజీకి ఉన్న అభిమానం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీపీఓ శ్రీనివాస చారి, ఏడీ మైన్స్ క్రాంతి కుమార్, డీవైఎస్ఓ రాందాస్, పరిశ్రమల శాఖ జీఎం హన్మంతు, జిల్లా వైద్యాధికారి ఏంజెలా అల్బ్రెడ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ స్వప్న, కలెక్టరేట్ పర్యవేక్షకులు ఉమారాణి, వైశాలి, తదితరులు పాల్గొన్నారు.

పర్యాటక, చారిత్రక ప్రాంతాలపై ఉత్తమ రీల్స్ పోటీలు..

-ఉత్తమ రీల్స్, వ్యూస్ ఉన్న వారికి నగదు బహుమతులు

- కలెక్టర్ గరిమ అగ్రవాల్



బలగం టీవీ,రాజన్న సిరిసిల్ల:

ఈ నెల 27వ తేదీన ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా జిల్లాలోని పర్యాటక, చారిత్రక ప్రాంతాలపై ఉత్తమ రీల్స్, వ్యూస్ పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఒక ప్రకటనలో తెలిపారు.ఎల్లారెడ్డిపేట మండలంలోని వెంకటాపూర్ వద్ద ఉన్న ఫారెస్ట్ అర్బన్ పార్క్, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ గుడి చెరువులో ఉన్న వీ టీ ఏ డీ ఏ పార్క్, నాంపల్లి గుట్ట కు సంబంధించిన ఉత్తమ రీల్స్, ఎక్కువ వ్యూస్ వచ్చే వారు ఈ నెల 20 వ తేదీ వరకు పంపించాలని సూచించారు.అర్బన్ ఫారెస్ట్ పార్క్, గుడి చెరువు బండ్ పార్క్, నాంపల్లి గుట్టలో పచ్చదనం, సందర్శకుల సౌకర్యార్థం కల్పించిన మౌలిక సదుపాయాలు, అటవీ సంపదపై విస్తృత ప్రచారం కల్పించి, సందర్శకులు వచ్చేలా సామాజిక మాధ్యమాల వేదికగా రీల్స్ పోటీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఆయా అంశాలపై విస్తృత ప్రచారం కల్పించాలని అధికారులను ఆదేశించారు.

అందరినీ ఆకర్షించేలా రీల్స్ పోటీలను నిర్వహించాలని, ఆయా ప్రాంతాల విశేషాలు అందరికీ తెలిసేలా సృజనాత్మకంగా రీల్స్ రూపొందించి, సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారం చేయడం ద్వారా ప్రజల్లో అవగాహన పెంపొందుతుందన్నారు.

ఈ పోటీలలో అత్యుత్తమంగా రీల్స్ రూపొందించిన వారిలో మొదటి బహుమతి రూ.15 వేలు, రెండో బహుమతి రూ.10 వేలు, మూడో బహుమతి రూ.5 వేల చొప్పున ప్రోత్సహకాలను అందజేస్తామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.

ఉత్తమ రీల్స్ రూపొందించి.. ఎక్కువ వ్యూస్ వచ్చిన రీల్స్ లింక్ ఈ కింది ఫోన్ నెంబర్ 9440239783కు వాట్స్ ఆప్ చేయగలరని పేర్కొన్నారు.

తెలుగు సాహిత్యానికి కాళోజీ సేవలు చిరస్మరణీయం



-ప్రజల్లో ఉద్యమ చైతన్యం నింపిన మహనీయుడు..

- ఎస్పీ మహేష్ బి. గితే

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల :

తెలుగు సాహిత్యానికి ప్రజాకవి కాళోజీ నారాయణరావు చేసిన సేవలు చిరస్మరణీయమని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అన్నారు. కాళోజీ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో కాళోజీ చిత్రపటానికి ఎస్పీ పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ బి. గితే మాట్లాడుతూ తెలంగాణ భాష పరిరక్షణకు కాళోజీ విశేష కృషి చేశారని, తన కవితలు, రచనల ద్వారా ప్రజల్లో ఉద్యమ చైతన్యాన్ని నింపారని కొనియాడారు. తెలుగు సాహితీ రంగానికి ఆయన చేసిన సేవలు మరువలేనివని, తెలంగాణ కవులు, రచయితలకు కాళోజీ దార్శనికుడిగా, స్ఫూర్తిదాతగా నిలిచారని పేర్కొన్నారు.భారతదేశ అత్యున్నత పౌర పురస్కారం పద్మవిభూషణ్‌తో సత్కరించబడిన కాళోజీ నారాయణరావు ఆశయాలు, స్ఫూర్తిని ప్రజలు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు మధుకర్, సురేష్, రమేష్, సీఐలు మధుకర్, మొగిలి, శ్రీలత, అడ్మినిస్ట్రేషన్ అధికారి పద్మ, ఆర్ఎస్ఐలు, పోలీస్ కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

-ఎస్పీ మహేష్ బి. గితే



బలగం టీవీ,రాజన్న సిరిసిల్ల :

ఈనెల 12న నిర్వహించనున్న జాతీయ మెగా లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే మాట్లాడుతూ రాజీ పడదగిన కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవాలని కోరారు.

క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన, కుటుంబపరమైన వివాదాలు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్, డ్రంక్ అండ్ డ్రైవ్, పెట్టి కేసులు తదితర రాజీ పడదగిన కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చని తెలిపారు.

రాజీ మార్గమే రాజమార్గమని, చిన్నచిన్న కేసులతో కక్షలు పెంచుకుని విలువైన సమయం, డబ్బును వృథా చేసుకోవద్దని సూచించారు. న్యాయవ్యవస్థ కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రాజీ పడదగిన కేసులను పోలీసులు గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించాలని, పరస్పర అంగీకారంతో కేసుల పరిష్కారానికి కృషి చేయాలని పోలీసు అధికారులను, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుళ్లు, సిబ్బందిని ఆదేశించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వర న్యాయం అందుతుందని పేర్కొన్నారు.

తెలంగాణ భాష, సంస్కృతి పరిరక్షణకు కృషి చేయాలి



-మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ చక్రపాణి

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:


ప్రజాకవి, స్వాతంత్ర్య సమరయోధుడు కాళోజీ నారాయణరావు ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ చక్రపాణి అన్నారు. కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా బుధవారం పురపాలక సంఘ కార్యాలయంలో కాళోజి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా జిందం కళ చక్రపాణి మాట్లాడుతూ కాళోజీ నారాయణరావు తన రచనలు, కవితల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చిన గొప్ప ప్రజాకవి అని కొనియాడారు. నిజాం పాలనలో రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడిన కాళోజీ, తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలపై తన గళాన్ని వినిపించారని తెలిపారు. 1969 తెలంగాణ ఉద్యమంలోనూ పాల్గొని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఆకాంక్షను తన రచనల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లారని పేర్కొన్నారు.

తెలంగాణ భాష, యాసకు తన రచనల ద్వారా కాళోజీ ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారని అన్నారు. ఆయన సేవలను గుర్తించి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కాళోజీ జన్మదినాన్ని తెలంగాణ భాషా దినోత్సవంగా ప్రకటించినరని అన్నారు.

కాళోజీ ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ భాష, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖాదీర్ పాషా, వైస్ చైర్మన్ దార్ల సందీప్, కౌన్సిలర్లు వెముల రాములు, మొగిలి నాగరాజు, కూర భాగ్యలక్ష్మి దేవరాజ్, ఆడెపు చంద్రకళ ప్రభాకర్, ఉరగొండ లక్ష్మీ రాజు, కోఆప్షన్ సభ్యుడు నంది శంకర్, గుండ్లపల్లి పూర్ణచందర్, అడిచర్ల సాయి కృష్ణ, కొండ నరేష్, రిక్కమల్లె సంపత్, ఆకుల కృష్ణ, పుర ప్రముఖులు, మున్సిపల్ ఏఈ నరసింహస్వామి, అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



కాళోజీ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం

-బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల

ప్రముఖ ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు ఆశయాలు, రచనలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని బీఆర్ఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య అన్నారు. కాళోజీ జయంతి సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్‌లో కాళోజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య మాట్లాడుతూ తెలంగాణ భాష, సంస్కృతి పరిరక్షణతో పాటు ప్రజల్లో చైతన్యం నింపేందుకు కాళోజీ చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. ప్రజల సమస్యలను తన రచనల ద్వారా బలంగా వినిపించిన కాళోజీని తెలంగాణ సమాజం ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి, రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, సిరిసిల్ల శాఖ అధ్యక్షుడు జిందం చక్రపాణి, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం.. దశలవారీగా అభివృద్ధి పనులు..



-మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ చక్రపాణి

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:

పట్టణంలోని అన్ని వార్డుల్లో ప్రజల అవసరాలకు అనుగుణంగా దశలవారీగా, ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతూ సిరిసిల్ల సమగ్ర అభివృద్ధికి మున్సిపల్ పాలకవర్గం కృషి చేస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ చక్రపాణి అన్నారు.సిరిసిల్ల పట్టణంలోని 21వ వార్డులో పురపాలక సంఘం ఆధ్వర్యంలో చేపట్టనున్న అభివృద్ధి పనులకు మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ చక్రపాణి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిందం కళ చక్రపాణి మాట్లాడుతూ 21వ వార్డులో ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించడంలో భాగంగా మురుగునీటి కాలువ సమస్యను స్థానిక కౌన్సిలర్ ఎలుక వెంకటేశం తన దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించినట్లు తెలిపారు. మున్సిపల్ సాధారణ నిధుల నుంచి రూ.3 లక్షలు కేటాయించి నూతన సిమెంట్ మురుగునీటి కాలువ నిర్మాణ పనులను ప్రారంభించినట్లు పేర్కొన్నారు.

అనంతరం వార్డు ప్రజలతో పారిశుధ్యం, ఇతర మున్సిపల్ సేవలపై చర్చించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దార్ల సందీప్, కౌన్సిలర్లు ఎలుక వెంకటేశం, వేముల రాములు, మొగిలి నాగరాజు, సాగల హరిప్రసాద్, బత్తుల రమేష్, మాజీ కౌన్సిలర్లు గుండ్లపల్లి పూర్ణచందర్, రిక్కమల్లె సంపత్, ఆకుల కృష్ణ, అడిచర్ల సాయి కృష్ణ, మున్సిపల్ ఏఈ నరసింహస్వామి, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

తెలంగాణ యాసకు అక్షర గౌరవం.. కాళోజీ కలానికి ఘన నివాళి..!

బలగం టీవీ, రుద్రంగి :

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం మానాల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకుని తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు తిరుపతి విద్యార్థులకు తెలంగాణ భాష, యాస గొప్పతనంతో పాటు కాళోజీ సాహిత్య ప్రస్థానం, ప్రజా చైతన్యానికి ఆయన చేసిన కృషిని వివరించారు. తెలంగాణ యాస మన సంస్కృతి, సంప్రదాయం, జీవన విధానం, ఆత్మగౌరవానికి ప్రతీక అని తెలిపారు.

విద్యార్థులు మాతృభాష పట్ల గౌరవాన్ని పెంపొందించుకోవాలని, తెలంగాణ సాహిత్యం గురించి తెలుసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కాళోజీ నారాయణరావుకు ఘన నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తిరుపతి, ఉపాధ్యాయులు మానస, గౌతమి, వాణి, ప్రియాంక, మంజుల, విద్యార్థులు పాల్గొన్నారు.





వేధింపులపై నిర్భయంగా ఫిర్యాదు చేయాలి

-విద్యార్థులకు గుడ్‌టచ్.. బ్యాడ్‌టచ్‌పై షీ టీమ్ అవగాహన

బలగం టీవీ,రాజన్న సిరిసిల్ల

విద్యార్థుల భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తూ జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు జిల్లా షీ టీమ్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గంభీరావుపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని గోరంటల, గజసింగవరం గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా విద్యార్థులకు గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్, పోక్సో చట్టం, మహిళా చట్టాలు, సామాజిక మాధ్యమాల వినియోగం, ఆన్‌లైన్ మోసాలు తదితర అంశాలపై వివరించారు. ఎవరైనా వేధింపులకు గురిచేస్తే భయపడకుండా వెంటనే షీ టీమ్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచుతామని, నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సామాజిక మాధ్యమాల్లో అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తులకు స్పందించకూడదని, వ్యక్తిగత సమాచారం, ఫొటోలు, ఇతర వివరాలను వారితో పంచుకోవద్దని విద్యార్థులకు సూచించారు.

ఆగస్టు నెలలో షీ టీమ్‌కు అందిన ఫిర్యాదుల ఆధారంగా మూడు కేసులు నమోదు చేసి, మహిళలు, విద్యార్థులను వేధిస్తున్న వారిని గుర్తించినట్లు అధికారులు తెలిపారు. అనంతరం వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించినట్లు పేర్కొన్నారు.వేధింపులకు సంబంధించిన ఫిర్యాదుల కోసం షీ టీమ్ నంబర్ 87126 56425ను సంప్రదించాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఏఎస్ఐలు ప్రమీల, రవి, సిబ్బంది శ్రీలత, ప్రియాంక, శ్రీనివాస్, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాల ఆవరణలో పెరిగిన గడ్డిని తొలగించిన పేరెంట్స్ కమిటీ...

బలగం టీవీ, గంభీరావుపేట



టీజీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ నర్మాల పాఠశాల, జూనియర్ కళాశాల ఆవరణలో విపరీతంగా పెరిగిన గడ్డితో విద్యార్థులు ఇబ్బందులు ఎదురుకోగా,ఈ విషయాన్ని పాఠశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం నూతనంగా ఎన్నికైన పేరెంట్స్ కమిటీ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన పేరెంట్స్ కమిటీ చైర్మన్ అంకం మానస, వైస్ చైర్మన్ శనిగరపు నరేష్‌వర్మ, కార్యవర్గ సభ్యులు జోగు జగన్ తదితరులు గురువారం పాఠశాల ఆవరణలో గడ్డి నివారణ మందు పిచికారీ చేయించారు.

ఈ సందర్భంగా పేరెంట్స్ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అవసరమైతే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పాఠశాల అభివృద్ధికి సహకరిస్తామని పేర్కొన్నారు.అధ్యాపకులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి, ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదిగేలా కృషి చేయాలని కోరారు. విద్యార్థుల సౌకర్యాలు, పాఠశాల అభివృద్ధికి తల్లిదండ్రులు కూడా తమ వంతు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.



యూరియా కోసం గాలిపల్లి సొసైటీకి తాళం వేసిన రైతులు..

బలగం టీవీ, ఇల్లంతకుంట:

ఇల్లంతకుంట మండలం గాలిపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయానికి రైతులు తాళం వేసి నిరసన చేపట్టారు. సొసైటీ పరిధిలోని గ్రామాల రైతులకే యూరియా అందించాలని డిమాండ్ చేస్తూ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. జిల్లా యూనిట్‌కు కాకుండా స్థానిక రైతులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.



ఎల్లారెడ్డిపేటలో శ్రీ నీలకంఠ చేనేత సంక్షేమ సంఘం ప్రారంభోత్సవం..

బలగం టీవీ, ఎల్లారెడ్డిపేట:

ఎల్లారెడ్డిపేటలో ఈ రోజు శ్రీ నీలకంఠ చేనేత సంక్షేమ సంఘం ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షులు, ఫ్యాక్స్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఎనుగందుల నరసింహులు పాల్గొని సంఘం ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

బంగ్లాదేశ్‌లో ఇద్దరు హిందువుల దారుణ హత్య

బలగం టీవీ,డెస్క

బంగ్లాదేశ్‌లో మైనారిటీలపై దాడుల నేపథ్యంలో వేర్వేరు ఘటనల్లో ఇద్దరు హిందువులు దారుణ హత్యకు గురయ్యారు. మృతుల్లో ఓ మహిళ కూడా ఉండటంతో హిందూ మైనారిటీల భద్రతపై మరోసారి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

నౌగావ్ జిల్లా మహాదేవ్‌పూర్‌లో 45 ఏళ్ల స్వర్ణకారుడు అలీఫ్ చంద్ర దత్తాపై దుండగులు పదునైన ఆయుధంతో దాడి చేసి, బంగారం, రూ.7 లక్షల బంగ్లాదేశీ టాకాలు దోచుకెళ్లారు. తీవ్రంగా గాయపడిన ఆయన చికిత్స పొందుతూ మృతిచెందారు. ఇది దోపిడీ ఘటన మాత్రమేనా, మరేదైనా కక్ష ఉందా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కాక్స్‌బజార్ జిల్లా మహేశ్‌ఖాలీ ఉపజిల్లాలో 45 ఏళ్ల రాణి సుశీల్ ఇంట్లో వంట చేస్తుండగా చోరీకి వచ్చిన గుర్తుతెలియని వ్యక్తి ఆమెపై కత్తితో దాడి చేసి పరారయ్యాడు. తీవ్రంగా గాయపడిన ఆమె ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. నిందితుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఇటీవల రంగ్‌పూర్‌లో రిటైర్డ్ హిందూ ఉపాధ్యాయుడు గణపతి చక్రవర్తితో పాటు ఆయన కుటుంబంలోని మరో ముగ్గురు హత్యకు గురైన ఘటన మరువకముందే తాజా ఘటనలు కలకలం రేపుతున్నాయి.



గణేశ్ ఉత్సవాలు ప్రశాంతవాతావరణంలో పూర్తి చేయాలి

- ఖైరతాబాద్ విశ్వేశ్వరయ్య భవన్‌లో సిపి సజ్జనర్ అధ్యక్షతన ఉన్నతాధికారుల సమన్వయ సమావేశం

- గణేశ్ నిమజ్జనం సజావుగా సాగేలా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలి

- హైదరాబాద్ సీపీ, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్

బలగం టీవీ, హైదరాబాద్

గణేశ్ విగ్రహాల ప్రతిష్ఠాపన, ఉత్సవాలు, నిమజ్జన ఊరేగింపు కార్యక్రమాలను నగరంలో అత్యంత వైభవంగా, ప్రశాంత వాతావరణంలో సజావుగా పూర్తి చేసేందుకు పోలీసులు, జీహెచ్ఎంసీ ప్రత్యేక దృష్టిసారించాయి. ఇందులో భాగం బుధవారం హైదరాబాదు నగర పోలీసు కమిషనర్ వీ.సీ. సజ్జనర్ అధ్యక్షతన ఖైరతాబాదులోని విశ్వేశ్వరయ్య భవన్‌లో అన్ని ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులతో సమగ్ర సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అడిషనల్ సీపీ తఫ్సీర్ ఇక్బాల్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, జాయింట్ సీపీలు డీ. జోయల్ డేవిస్, ఎస్.ఎం. విజయ్ కుమార్, శ్రీమతి చందనా దీప్తిలతో పాటు హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజ్‌గిరి, ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ల పోలీసు అధికారులు, కలెక్టర్లు, హైడ్రా, ఆర్టీసీ, ఫైర్ సర్వీసెస్, సమాచార పౌరసంబంధాల శాఖ, రవాణా, పర్యాటక, ఆరోగ్య, రోడ్లు-భవనాలు, విద్యుత్, వాటర్ వర్క్స్, హెచ్ఎమ్‌డిఏ, మెట్రో రైల్, ఎమ్ఎమ్‌టిఎస్ శాఖల ప్రతినిధులు హాజరై తమ శాఖల వారీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర పోలీసు కమిషనర్ సజ్జనర్ మాట్లాడుతూ, గత ఐదేళ్ల అనుభవాలను దృష్టిలో ఉంచుకుని అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా విగ్రహాల ఊరేగింపు మార్గాల్లో రోడ్లకు అడ్డంగా వేలాడుతున్న, వదులుగా ఉన్న విద్యుత్, కేబుల్ మరియు ఇంటర్నెట్ వైర్లను వెంటనే తొలగించాలని, రామాంతపూర్ లాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా తగిన ఎత్తు వరకు క్లియరెన్స్ ఇవ్వాలని స్పష్టం చేశారు. గణేష్ మండప నిర్వాహకులకు నిబంధనల ప్రకారం సురక్షితమైన విద్యుత్ కనెక్షన్లు కల్పించాలని, తప్పనిసరిగా ఎర్తింగ్ ప్రక్రియ పూర్తి చేసి ఎలక్ట్రికల్ ఇన్స్పెక్టరేట్ అనుమతులు పొందాలని సూచించారు. విద్యుత్ శాఖాధికారులు పోలీసు శాఖతో నిరంతరం సంప్రదింపుల్లో ఉండాలని, ఏదైనా సరఫరా నిలిపివేత లేదా వైర్ల తొలగింపు చర్యలు తీసుకునే ముందు స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని స్పష్టం చేశారు. ఉత్సవాల సందర్భంగా ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్ జిల్లా పరిధిలో 26 ప్రాంతాల్లో, అలాగే బాలాపూర్ పరిధిలోనూ ప్రత్యేక వైద్య శిబిరాలు, అంబులెన్సులు, పారామెడికల్ సిబ్బందిని 24/7 అందుబాటులో ఉంచాలని ఆరోగ్య శాఖ అధికారులను కోరడంజరిగింది. ప్రజలకు అవసరమైన తాగునీటి సరఫరా, మెరుగైన పారిశుద్ధ్య చర్యలు నిరంతరం కొనసాగాలని వాటర్ వర్క్స్, జీహెచ్ఎంసి అధికారులను కోరారు. సెప్టెంబర్ 25న జరిగే ప్రధాన నిమజ్జనం సందర్భంగా ప్రజల సౌకర్యార్థం నగరంలో అర్ధరాత్రి 1 గంట వరకు మెట్రో రైలు సేవలను, అలాగే నాంపల్లి, లక్డీకాపూల్, ఖైరతాబాద్, సంజీవయ్య పార్క్, జేమ్స్ స్ట్రీట్, బెగంపేట్ స్టేషన్ల నుండి రాత్రంతా ఎంఎమ్‌టిఎస్ రైళ్లను నడిపించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు వెల్లడించారు అని తెలిపారు.

'యాక్ట్ విత్ స్పీడ్' పేరుతో యాక్సిస్ బ్యాంక్ స్పర్ష్ వీక్ 2026

బలగం టీవీ, హైదరాబాద్

దేశవ్యాప్తంగా కస్టమర్లతో సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు యాక్సిస్ బ్యాంక్ 'స్పర్ష్ వీక్ 2026'ను ప్రారంభించింది. ఈ నెల 7 నుంచి 11వ తేదీ వరకు 'యాక్ట్ విత్ స్పీడ్' థీమ్‌తో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో 2.5 లక్షల మందికి పైగా కస్టమర్లతో సంభాషించి, వారి అభిప్రాయాలపై వేగంగా చర్యలు తీసుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది.

కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు 90 మందికి పైగా బ్యాంకు ఉన్నతాధికారులు బ్రాంచ్‌లు, లోన్ సెంటర్లు, ఇతర కార్యాలయాలను సందర్శించి కస్టమర్లు, ఉద్యోగులతో నేరుగా మాట్లాడనున్నారు. స్పర్ష్ అనేది కస్టమర్లను కలిసే కార్యక్రమం మాత్రమే కాదని, సంస్థ కార్యకలాపాల్లో వారిపట్ల అంకితభావాన్ని ప్రతిబింబించే వేదిక అని యాక్సిస్ బ్యాంక్ ఎండీ, సీఈఓ అమితాబ్ చౌదరి తెలిపారు.

స్పర్ష్ వీక్‌లో వృద్ధుల కోసం పెన్షన్, డిజిటల్ బ్యాంకింగ్‌పై అవగాహనా కార్యక్రమాలు, ఎన్ఆర్ఐల కోసం గ్లోబల్ బ్యాంకింగ్ సమావేశాలు నిర్వహిస్తున్నారు. మహిళా పారిశ్రామికవేత్తల కోసం 'ఉమెన్ ఎంటర్‌ప్రైన్యూర్ కనెక్ట్', వ్యాపారుల కోసం ఎంఎస్ఎంఈ రౌండ్‌టేబుల్స్, రైతుల కోసం ట్రాక్టర్ లోన్ కార్నివాల్స్, గ్రామీణ కస్టమర్ల కోసం 'అప్నా గావ్ అప్నా దేశ్' కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

కస్టమర్ల అభిప్రాయాలను నేరుగా తెలుసుకునేందుకు 'లెట్స్ లిసన్' సెషన్లు నిర్వహిస్తున్నారు. ఉద్యోగుల కోసం ఏఐ మాస్టర్‌క్లాస్‌లు, హ్యాకథాన్‌లు, డిజైన్ థింకింగ్ వర్క్‌షాప్‌లు చేపడుతున్నారు. కస్టమర్ల అభిప్రాయాలను స్వీకరించడం నుంచి అమలు చేయడం వరకు పట్టే సమయాన్ని తగ్గించడమే స్పర్ష్ వీక్ ప్రధాన లక్ష్యమని బ్యాంక్ తెలిపింది.

సైనిక విన్యాసాల్లో విషాదం

చైనా తయారీ ట్యాంక్ పేలి ఇద్దరు బంగ్లాదేశ్ సైనికులు మృతి!

హథజారి ఫైరింగ్ రేంజ్‌లో ప్రమాదం.. ఆర్మీ అధికారికి తీవ్ర గాయాలు

బలగం టీవీ, హైదరాబాద్

బంగ్లాదేశ్‌లో జరిగిన సైనిక విన్యాసాల్లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. బంగ్లాదేశ్ ఆర్మీ ఉపయోగిస్తున్న చైనా తయారీ యుద్ధ ట్యాంక్ ఉన్నట్టుండి పేలిపోవడంతో ఇద్దరు సైనికులు అక్కడికక్కడే మరణించారు. ఈ దుర్ఘటనలో మరొక సీనియర్ మిలిటరీ అధికారి తీవ్రంగా గాయపడ్డారు.

ఫైరింగ్ చేస్తుండగా పేలిన 'టైప్ 59' ట్యాంక్:

బుధవారం చట్టోగ్రామ్‌లోని హథజారి ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్‌లో బంగ్లాదేశ్ ఆర్మీ క్రమబద్ధమైన సైనిక విన్యాసాలు నిర్వహించింది. ఈ విన్యాసాల్లో భాగముగా చైనాకు చెందిన 'టైప్ 59' (టీ-59) రకానికి చెందిన యుద్ధ ట్యాంక్ నుంచి ఫైరింగ్ చేస్తుండగా అకస్మాత్తుగా అది పేలిపోయింది.

ఈ ప్రమాదంలో ట్యాంక్ లోపల ఉన్న ఇద్దరు సైనికులు మృతి చెందగా, తీవ్రంగా గాయపడిన సీనియర్ ఆర్మీ అధికారిని మెరుగైన వైద్యం కోసం హెలికాప్టర్‌లో ఢాకాలోని కంబైన్డ్ మిలిటరీ హాస్పిటల్ (CMH)కి తరలించారు.

దర్యాప్తునకు ఆదేశించిన ఐఎస్పీఆర్:

ఈ ప్రమాదానికి సంబంధించిన వీడియో క్లిప్‌లు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. యుద్ధ



ట్యాంక్ ఎందుకు పేలిందనే దానికి కచ్చితమైన సాంకేతిక కారణాలు ఇంకా నిర్ధారణ కాలేదని, దీనిపై సమగ్ర విచారణ జరిపి ప్రమాద పరిస్థితులను గుర్తిస్తామని బంగ్లాదేశ్ ఆర్మీకి చెందిన 'ఇంటర్-సర్వీసెస్ పబ్లిక్ రిలేషన్స్' (ISPR) మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది.

టిబెట్‌లో భారీ భూకంపం



రిక్టర్ స్కేలుపై 5.3 తీవ్రత

నేపాల్‌లోనూ కంపించిన భూమి.. ఇళ్ల నుంచి పరుగులు తీసిన జనం

35 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం గుర్తించిన ఈఎమ్ఎస్‌సీ

బలగం టీవీ, హైదరాబాద్

టిబెట్‌లో బుధవారం భారీ భూకంపం సంభవించింది. దీని ప్రభావంతో పొరుగునే ఉన్న నేపాల్‌లోని పలు ప్రాంతాల్లో శక్తివంతమైన ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. రిక్టర్ స్కేలుపై ఈ భూకంప తీవ్రత 5.3గా నమోదైనట్లు యూరోపియన్-మెడిటరేనియన్ సిస్మోలాజికల్ సెంటర్ (EMSC) వెల్లడించింది.

35 కిలోమీటర్ల లోతులో కేంద్రం:

భూమి అంతర్భాగంలో 35 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు ఈఎమ్ఎస్‌సీ అధికారులు స్పష్టం చేశారు. అయితే భారత జాతీయ భూకంప పరిశోధన కేంద్రం (NCS) మాత్రం ఈ భూకంప తీవ్రతను 5.0గా నిర్ధారించింది.

భయాందోళనలో ప్రజలు:

టిబెట్‌లో సంభవించిన భూకంపం ధాటికి నేపాల్ సరిహద్దు ప్రాంతాల్లో భూమి తీవ్రంగా కంపించింది. దీంతో భయాందోళనకు గురైన ప్రజలు తమ ఇళ్లు, భవనాల నుంచి రోడ్లపైకి పరుగులు తీశారు. ఈ ఘటన వల్ల సంభవించిన ప్రాణ, ఆస్తి నష్టాలకు సంబంధించిన అధికారిక వివరాలు ఇంకా వెలువడాల్సి ఉంది.

వారంలో రెండోసారి ప్రకంపనలు:

టిబెట్‌లో భూకంపం సంభవించడం గత కొన్ని రోజుల్లో ఇది రెండోసారి. గత గురువారం కూడా ఇక్కడ 5.1 తీవ్రతతో భూమి కంపించినట్లు అమెరికా జియోలాజికల్ సర్వే (USGS) వెల్లడించిన విషయం విధితమే. ఆ సమయంలో భూకంప కేంద్రం భూమికి 10 కిలోమీటర్ల లోతులో ఉన్నట్లు గుర్తించారు. వరుస ప్రకంపనలతో ఆ ప్రాంత వాసులు తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు

అమెరికా-కెనడా వాణిజ్య వివాదం మరింత ముదురు

బలగం టీవీ, హైదరాబాద్

అమెరికా-కెనడా మధ్య వాణిజ్య వివాదం మరింత ముదిరింది. కెనడా ప్రతీకార సుంకాలు అమల్లోకి వచ్చిన నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కెనడియన్ వాహనాలు, ఆటో విడిభాగాలు, మద్యం, పాల ఉత్పత్తుల దిగుమతులపై ఆంక్షలు విధిస్తూ ఐదు ఉత్తర్వులు జారీ చేశారు. అమెరికా ఉత్పత్తులకు కెనడా సమాన మార్కెట్ అవకాశాలు కల్పించే వరకు ఈ ఆంక్షలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.

ఎంపిక చేసిన కెనడియన్ వాహనాలు, ఆటో విడిభాగాలు, పాల ఉత్పత్తులు, మద్యం దిగుమతులను నిషేధించేలా ట్రంప్ ఉత్తర్వులు జారీ చేశారు. మోటార్ వాహనాలపై అదనపు సుంకాల పరిధిలోనూ మార్పులు చేశారు. అమెరికా మద్యం ఉత్పత్తులపై కెనడాలోని కొన్ని ప్రావిన్సులు విధిస్తున్న ఆంక్షలకు ప్రతిస్పందనగానే ఈ చర్యలు తీసుకున్నట్లు అమెరికా తెలిపింది.

ప్రభుత్వ కొనుగోళ్లలోనూ కెనడాకు నో

అమెరికా ప్రభుత్వ భారీ కొనుగోళ్లలో కెనడియన్ ఉత్పత్తులను తొలగించాలని ట్రంప్ ఆదేశించారు. జనరల్ సర్వీసెస్ అడ్మినిస్ట్రేషన్, అమెరికా వాణిజ్య ప్రతినిధి కార్యాలయం ఈ ప్రక్రియ చేపట్టాలని సూచించారు. ఏటా 5,000 కోట్ల డాలర్లకుపైగా విలువైన ప్రభుత్వ కొనుగోళ్లు జరిగే షెడ్యూళ్ల నుంచి కెనడాలో తయారైన ఉత్పత్తులను తొలగించాలని ఆదేశించారు. 'సమాన ప్రయోజనం లేకుంటే మార్కెట్ ప్రవేశం లేదు' అనే విధానాన్ని ప్రకటించారు.



కెనడా ప్రతీకార సుంకాలు అమలు

అమెరికా వస్తువులపై కెనడా విధించిన ప్రతీకార సుంకాలు మంగళవారం అర్ధరాత్రి నుంచి అమల్లోకి వచ్చాయి. దాదాపు 2,800 కోట్ల డాలర్ల విలువైన అమెరికా దిగుమతులపై 15 నుంచి 50 శాతం వరకు సుంకాలు విధించింది. ఉక్కు, అల్యూమినియం, టాయిలెట్ పేపర్, వినోద యంత్రాలు సహా సుమారు 700 రకాల ఉత్పత్తులపై వీటి ప్రభావం పడనుంది.

ఇరు దేశాల మధ్య సుమారు 18 నెలలుగా కొనసాగుతున్న వాణిజ్య వివాదం తాజా నిర్ణయాలతో మరింత తీవ్రరూపం దాల్చింది. గత నెలలో జరిగిన వాణిజ్య చర్చలు విఫలమవడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది.

గణేష్ నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన



బలగం టీవీ, హైదరాబాద్

గణేష్ నిమజ్జన ఊరేగింపును సురక్షితంగా, సజావుగా, పర్యావరణహితంగా నిర్వహించేందుకు మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి.వినయ్ కృష్ణా రెడ్డి ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధికా గుప్తాతో కలిసి బుధవారం వివిధ చెరువులు, కుంటలు, నిమజ్జన ప్రాంతాల్లో క్షేత్రస్థాయి తనిఖీ నిర్వహించారు. ఆయా ప్రాంతాల డిప్యూటీ కమిషనర్లు, ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, యూబీడీ, పారిశుద్ధ్య విభాగాలు, రామ్‌కీ, ఈపీటీఆర్ఐ అధికారులు పాల్గొన్నారు. నిమజ్జన ఏర్పాట్లు, పారిశుద్ధ్య పనులు, భద్రతా చర్యలు, అప్రోచ్ రోడ్లు, లైటింగ్ మరియు భక్తులకు కల్పించాల్సిన సదుపాయాలను కమిషనర్ సమగ్రంగా పరిశీలించారు.

రాంపల్లి లేక్, నాగారం వార్డు, ఘట్‌కేసర్ సర్కిల్ వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన కమిషనర్, పెద్ద విగ్రహాల నిమజ్జనంతోపాటు చిన్న గణేష్ విగ్రహాల కోసం చెరువుకు సమీపంలో బేబీ పాండ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ బేబీ పాండ్‌ను భవిష్యత్తులో బతుకమ్మ కార్యక్రమాలకూ వినియోగించుకునే విధంగా నిర్మించి, నిర్వహించాలని సూచించారు. చిన్న, పెద్ద విగ్రహాలకు రెండు వేర్వేరు నిమజ్జన పాయింట్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. చెరువు వద్ద క్రేన్లు, వైద్య సహాయం, అంబులెన్సులు, ఫైర్ సేఫ్టీ సదుపాయాలు, కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడంతోపాటు పాత గణేష్ విగ్రహాలను తొలగించి, ఈ ఏడాది నిమజ్జనం చేసిన విగ్రహాలను కూడా సకాలంలో తొలగించాలని సూచించారు.

కాప్రా చెరువు బేబీ పాండ్, ఉప్పల్ సర్కిల్ వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన కమిషనర్, చిన్న గణేష్ విగ్రహాలను నిర్దేశిత కృత్రిమ నిమజ్జన కొలనులోనే నిమజ్జనం చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. బేబీ పాండ్‌ను పూర్తిగా ఖాళీ చేసి అడుగుభాగంలో పేరుకుపోయిన మట్టి, పూడికను తొలగించి, సమగ్ర పారిశుద్ధ్య పనులు పూర్తి చేసి, తాజా నీటితో తిరిగి నింపాలని ఆదేశించారు. నిమజ్జన ప్రాంతంలో తగిన లైటింగ్, అప్రోచ్ రోడ్లు, సిబ్బంది, భక్తులకు అవసరమైన సదుపాయాలు కల్పించడంతో పాటు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు.

ఏడులాబాద్ లేక్, ఘట్‌కేసర్ సర్కిల్ వద్ద కూడా కమిషనర్, ఉప్పల్ జోనల్ కమిషనర్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. చిన్న విగ్రహాల నిమజ్జనం కోసం చెరువుకు సమీపంలో బేబీ పాండ్ నిర్మించాలని సూచించారు. చెరువులో ఉన్న పాత గణేష్ విగ్రహాలను తొలగించడంతో పాటు, ఈ ఏడాది నిమజ్జనం అనంతరం విగ్రహాలను కూడా సత్వరమే తొలగించాలని ఆదేశించారు. నిమజ్జన ప్రాంతంలో పూడిక, మట్టి, వ్యర్థాలను తొలగించి పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలని, క్రేన్లు, వైద్య సదుపాయాలు, అంబులెన్సులు, ఫైర్ సేఫ్టీ, కంట్రోల్ రూమ్, లైటింగ్ మరియు అప్రోచ్ రోడ్లను సిద్ధం చేయాలని సూచించారు.

ఉప్పల్ నల్ల చెరువు బేబీ పాండ్ వద్ద ఏర్పాట్లను పరిశీలించిన కమిషనర్, చిన్న గణేష్ విగ్రహాలను కృత్రిమ నిమజ్జన కొలనులోనే నిమజ్జనం చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాండ్‌ను పూర్తిగా ఖాళీ చేసి పూడిక, మట్టి తొలగించి శుభ్రపరిచి, తాజా నీటితో నింపాలని సూచించారు. భక్తులు, సిబ్బందికి అవసరమైన సదుపాయాలు, తగిన లైటింగ్, అప్రోచ్ రోడ్లు, భద్రతా ఏర్పాట్లు, నిరంతర పారిశుద్ధ్య నిర్వహణ ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

నిమజ్జన ప్రాంతాల్లో సేకరించే పూలు, ఇతర సేంద్రియ పూజా సామగ్రిని ప్రత్యేకంగా సేకరించి సహజ ఎరువుగా ప్రాసెస్ చేసేలా చర్యలు చేపట్టాలని కమిషనర్ సూచించారు. నిమజ్జనం సందర్భంగా ఉత్పత్తయ్యే ఇతర వ్యర్థాలను కూడా సక్రమంగా సేకరించి, శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించాలని ఆదేశించారు. సహజ చెరువులపై నిమజ్జన భారం తగ్గించడం, జలవనరులను పరిరక్షించడం, భక్తుల భద్రతను నిర్ధారించడం, నిమజ్జన ప్రాంతాలను పరిశుభ్రంగా నిర్వహించడం ప్రధాన లక్ష్యాలుగా అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని కమిషనర్ ఆదేశించారు. గణేష్ నిమజ్జనం భక్తిశ్రద్ధలతో పాటు పర్యావరణ బాధ్యతతో కూడిన కార్యక్రమంగా జరిగేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.



దులీప్ ట్రోఫీ ఈస్ట్ జోన్‌దేనా!:

తిలక్ వర్మ మిస్ సెంచరీ..
కుప్పకూలిన సౌత్ జోన్ తొలి ఇన్నింగ్స్
ఇషాన్ కిషన్ అర్ధశతకం (80)..
సౌత్ జోన్‌పై ఈస్ట్ 584 పరుగుల ఆధిక్యం
నేడు ఫైనల్ ఆఖరి రోజు..
టైటిల్ దిశగా ఈస్ట్ జోన్ అడుగులు

బలగం టీవీ, హైదరాబాద్



ప్రతిష్టాత్మక దులీప్ ట్రోఫీ 2026 ఫైనల్ పోరులో ఈస్ట్ జోన్ విజయం దిశగా అప్రతిహతంగా సాగుతోంది. సౌత్ జోన్‌పై ఏకంగా 584 పరుగుల ఆకాశమే హద్దుగా భారీ ఆధిక్యాన్ని సాధించి, టైటిల్‌ను దాదాపు ఖాయం చేసుకుంది. 372 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఈస్ట్ జోన్.. నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి 5 వికెట్ల నష్టానికి 212 పరుగులు చేసింది.

కిషన్, శిఖర్ మోహన్ ధనాధన్: ఈస్ట్ జోన్ రెండో ఇన్నింగ్స్‌లో వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ (80; 98 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్సర్లు) మైదానంలో ఫోర్లు, సిక్సర్లతో విరుచుకుపడగా, శిఖర్ మోహన్ (52; 85 బంతుల్లో) బాధ్యతాయుతమైన హాఫ్ సెంచరీతో రాణించాడు. వైభవ్ సూర్యవంశీ (8), అభిమన్యు ఈశ్వరన్ (3) త్వరగానే నిష్క్రమించినా, ఆట ముగిసే సమయానికి కుమార్ కుశాగ్ర (34 బ్యాటింగ్), మహమ్మద్ ఖురైషి (26 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు. సౌత్ జోన్ బౌలర్లలో సిరాజ్, త్రిపురణ విజయ్, నిదీష్, షేక్ రషీద్ తలో వికెట్ పడగొట్టారు.

నరనరాన ఉత్కంఠ.. చేజారిన తిలక్ సెంచరీ: అంతకుముందు 42/6 ఓవర్‌నైట్ స్కోరుతో గురువారం తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన సౌత్ జోన్ 336 పరుగులకు ఆలౌటైంది. స్టార్ బ్యాటర్ తిలక్ వర్మ (99; 211 బంతుల్లో 9 ఫోర్లు) కేవలం ఒకే ఒక్క పరుగు తేడాతో సెంచరీ చేజార్చుకోవడం అభిమానులను తీవ్రంగా కలచివేసింది. దేవదత్ పడిక్కల్ (62), తెలంగాణ డీజీపీ కుమారుడు చామ మిలింద్ (43) రాణించినా జట్టును కాపాడలేకపోయారు. ఈస్ట్ జోన్ బౌలర్లలో ముఖేష్ కుమార్ 3, మహమ్మద్ షమీ, ఖురైషి, శిఖర్ మోహన్ చెరో 2 వికెట్లు తీశారు.

నట్టేట ముంచిన స్టార్ బౌలర్ సిరాజ్: ఫైనల్ మ్యాచ్‌కే నేరుగా బరిలోకి దిగిన టీమిండియా పేసర్ మహమ్మద్ సిరాజ్ తీవ్రంగా నిరాశపరిచాడు. తొలి ఇన్నింగ్స్‌లో 25 ఓవర్లు బౌలింగ్ చేసి 5.60 ఎకానమీతో ఏకంగా 140 పరుగులు ఇచ్చి ప్రత్యర్థి భారీ స్కోరుకు కారణమయ్యాడు.

టైటిల్ సమీకరణం: శుక్రవారం మ్యాచ్‌కు ఆఖరి రోజు కాగా, ఈస్ట్ జోన్ ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసి సౌత్ జోన్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించే అవకాశం ఉంది. సౌత్ జోన్ ముందు 585+ పరుగుల అసాధ్యమైన లక్ష్యం నిలవనుంది. ఒకవేళ సౌత్ జోన్ ఈ లక్ష్యాన్ని ఛేదించలేక మ్యాచ్ డ్రాగా ముగిసినా, తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం ఆధారంగా ఈస్ట్ జోన్‌నే విజేతగా ప్రకటిస్తారు.



ఆసియా క్రీడలకు వరద ముప్పు

నగోయాలో భారీ వర్షాలు.. 400 మంది క్రీడాకారుల తరలింపు

బలగం టీవీ, హైదరాబాద్

జపాన్‌లో సెప్టెంబరు 19 నుంచి అక్టోబరు 4 వరకు జరగనున్న ఆసియా క్రీడలకు భారీ వర్షాలు, వరదల ముప్పు పొంచి ఉంది. క్రీడలకు ఆతిథ్యమిస్తున్న నగోయాలో భారీ వర్షాలు కురుస్తుండటంతో వందలాది మంది క్రీడాకారులు, సిబ్బందిని అధికారులు ముందుజాగ్రత్తగా సురక్షిత ప్రాంతాలకు తరలించారు. మంగళవారం ఒక్క గంటలోనే 104 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

ఆసియా క్రీడల్లో 36 క్రీడాంశాల్లో 503 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారు. వీరిలో 269 మంది పురుషులు, 234 మంది మహిళలు ఉన్నారు. నగోయాలోని తాత్కాలిక వసతి కేంద్రాల్లో దాదాపు 400 మంది క్రీడాకారులు, సిబ్బంది బస చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో నీరు చేరడంతో పాటు వసతి కేంద్రాల్లోనూ నీరు కారుతున్నట్లు ఆరోపణలు వచ్చాయి.

నగోయాలోని పలు ప్రాంతాలు నీటమునిగాయి. సబ్‌వేలు, బస్సు సేవలను తాత్కాలికంగా నిలిపివేశారు. భారీ వరద ముప్పు నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. అయితే క్రీడాకారులందరూ సురక్షితంగా ఉన్నారని, పోటీలు జరిగే వేదికలకు ఎలాంటి ఇబ్బంది లేదని జపాన్ అధికారులు తెలిపారు. నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారమే ఆసియా క్రీడలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

టీమిండియాకు 'బిజీ బిజీ' షెడ్యూల్



ఐదు నెలల్లో ఏకంగా 41 మ్యాచ్‌లు!
సెప్టెంబర్ 13 నుంచి మళ్లీ మైదానంలోకి రోహిత్ సేన
ఆసియా గేమ్స్, ద్వైపాక్షిక సిరీస్‌లతో తీరిక లేని సమయం.. రొటేషన్ పాలసీకి బీసీసీఐ మొగ్గు

బలగం టీవీ, హైదరాబాద్

శ్రీలంకతో టెస్ట్ సిరీస్ ముగిసిన అనంతరం లభించిన చిన్నపాటి విశ్రాంతికి తెరపడనుంది. రాబోయే ఐదు నెలల్లో భారత క్రికెట్ జట్టుకు అత్యంత బిజీ షెడ్యూల్ ఎదురుకానుంది. వచ్చే ఏడాది ప్రారంభమయ్యే ఐపీఎల్ 2027 సీజన్ కంటే ముందు టీమిండియా వేర్వేరు ఫార్మాట్లలో ఏకంగా 41 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడనుంది. ఇందులో 7 టెస్టులు, 14 వన్డేలు, 20 టీ20 మ్యాచ్‌లు ఉన్నాయి.

అఫ్గానిస్థాన్‌తో టీ20ల పోరు ప్రారంభం:

వచ్చే ఆదివారం (సెప్టెంబర్ 13) నుంచి టీమిండియా మళ్లీ బిజీ షెడ్యూల్‌ను ప్రారంభించనుంది. సొంతగడ్డపై అఫ్గానిస్థాన్‌తో మూడు టీ20ల సిరీస్‌తో ఈ ప్రయాణం మొదలవుతుంది. ఆ తర్వాత వెస్టిండీస్‌తో 3 వన్డేలు, 5 టీ20లు ఆడనుంది. అదే సమయంలో శ్రేయస్ అయ్యర్ సారథ్యంలోని మరో భారత జట్టు జపాన్‌లో జరిగే ఆసియా గేమ్స్ టోర్నీలో పోటీపడనుంది.

క్యూలో న్యూజిలాండ్, ఆస్ట్రేలియా సిరీస్‌లు:

అక్టోబర్ చివరి వారంలో భారత్ న్యూజిలాండ్ పర్యటనకు వెళ్లనుండగా, డిసెంబర్‌లో శ్రీలంక జట్టు భారత్‌లో పర్యటించనుంది. వచ్చే ఏడాది జనవరిలో జింబాబ్వే వన్డే సిరీస్ తర్వాత, అత్యంత ప్రతిష్టాత్మకమైన బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ (5 టెస్టులు) కోసం ఆస్ట్రేలియా భారత్‌కు రానుంది. ఫిబ్రవరి 27న ఈ సిరీస్ ముగియగానే ఐపీఎల్ 2027 హడావుడి మొదలవుతుంది.

ఆటగాళ్లకు గాయాల బెడద – బీసీసీఐ రొటేషన్ ప్లాన్:

సుదీర్ఘమైన, తీరిక లేని షెడ్యూల్ కారణంగా ఆటగాళ్లు గాయపడకుండా కాపాడుకోవడం బీసీసీఐకి పెద్ద సవాలుగా మారింది. దీనికోసం ఇటీవల నిర్వహించిన రివ్యూ మీటింగ్‌లో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఆటగాళ్ల వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా 'రొటేషన్ పాలసీ' ని అమలు చేయాలని, సీనియర్ ఆటగాళ్లకు మధ్యమధ్యలో తగినంత విశ్రాంతి కల్పించాలని బీసీసీఐ భావిస్తోంది.

టీమిండియా తదుపరి మ్యాచ్‌ల వివరాలు:

భారత్ X అఫ్గానిస్థాన్: 3 టీ20లు (సెప్టెంబర్ 13 – 17)
జపాన్ X భారత్: ఏకైక టీ20 (సెప్టెంబర్ 22)
భారత్ X వెస్టిండీస్: 3 వన్డేలు, 5 టీ20లు (సెప్టెంబర్ 27 – అక్టోబర్ 16)
ఆసియా గేమ్స్ 2026: 3 టీ20లు (సెప్టెంబర్ 28 – అక్టోబర్ 3)
న్యూజిలాండ్ X భారత్: 2 టెస్టులు, 5 వన్డేలు, 5 టీ20లు (అక్టోబర్ 22 – నవంబర్ 27)
భారత్ X శ్రీలంక: 3 వన్డేలు, 3 టీ20లు (డిసెంబర్ 13 – 27)
భారత్ X జింబాబ్వే: 3 వన్డేలు (జనవరి 3 – 7, 2027)
భారత్ X ఆస్ట్రేలియా: 5 టెస్టులు (జనవరి 21 – ఫిబ్రవరి 27, 2027)



డిఫెండింగ్ చాంపియన్ అల్కరాజ్ అవుట్!

యూఎస్ ఓపెన్‌లో సంచలనం:
అద్భుత విజయం సాధించిన అమెరికన్ యువ సంచలనం బెన్ షెల్టన్ 4 గంటల 28 నిమిషాల మహా సంగ్రామం.. రెండోసారి గ్రాండ్‌స్లామ్ సెమీస్‌లోకి షెల్టన్

బలగం టీవీ, హైదరాబాద్

యూఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీలో ఊహించని సంచలనం నమోదైంది. పురుషుల సింగిల్స్ డిఫెండింగ్ చాంపియన్, స్పెయిన్ స్టార్ కార్లోస్ అల్కరాజ్ టోర్నీ నుంచి నిష్క్రమించాడు. గురువారం తెల్లవారుజాము వరకు అత్యంత హోరాహోరీగా సాగిన క్వార్టర్ ఫైనల్ పోరులో అమెరికాకు చెందిన యువ ప్లేయర్ బెన్ షెల్టన్ (Ben Shelton) అద్భుత విజయాన్ని అందుకుని సెమీఫైనల్లోకి అడుగుపెట్టాడు.

5 సెట్ల ఉత్కంఠ థ్రిల్లర్: అక్షరాలా 4 గంటల 28 నిమిషాల పాటు సాగిన ఈ సుదీర్ఘ సమరంలో బెన్ షెల్టన్ 6-7(5), 6-1, 6-3, 1-6, 7-6(7) తేడాతో అల్కరాజ్‌పై వీరోచిత విజయం సాధించాడు. మడిమ గాయం నుంచి కోలుకుని నాలుగు నెలల తర్వాత ఆడుతున్న తొలి టోర్నీలోనే అల్కరాజ్‌కు ఎదురుదెబ్బ తగలగా, అతనిపై బెన్ షెల్టన్‌కు కెరీర్‌లో ఇదే తొలి విజయం కావడం విశేషం.

మ్యాచ్ హైలైట్స్:

తొలి సెట్: తీవ్ర పోటీ మధ్య టైబ్రేకర్ వరకు వెళ్లిన తొలి సెట్‌ను అల్కరాజ్ 7-6తో కైవసం చేసుకున్నాడు.

షెల్టన్ రీ-ఎంట్రీ: రెండు, మూడు సెట్లలో ఫోర్‌హ్యాండ్ షాట్లతో భీకరంగా చెలరేగిన షెల్టన్ 6-1, 6-3తో సునాయాసంగా గెలుపొందాడు.

అల్కరాజ్ పుంజుకున్న వేళ: నాలుగో సెట్‌లో తన పాత రిథమ్‌ను అందుకున్న అల్కరాజ్ బేస్‌లైన్ షాట్లతో 6-1తో నెగ్గి మ్యాచ్‌ను నిర్ణయాత్మక ఐదో సెట్‌కు తీసుకెళ్లాడు.

సూపర్ టైబ్రేకర్: ఐదో సెట్‌లో ఇద్దరూ అమీతుమీ తేల్చుకోవడంతో సూపర్ టైబ్రేక్ అనివార్యమైంది. ఆర్థర్ ఆషే స్టేడియంలో ప్రేక్షకులు తీవ్ర ఉత్కంఠకు లోనవ్వగా, ఆఖరి నిమిషాల్లో ఒత్తిడిని జయించిన షెల్టన్ 10-7తో టైబ్రేకర్ కైవసం చేసుకుని విజేతగా నిలిచాడు.

అల్కరాజ్ తడబాటు: గాయం ప్రభావం వల్ల అల్కరాజ్ ఈ మ్యాచ్‌లో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. మ్యాచ్ వ్యాప్తంగా ఏకంగా 52 అన్‌ఫోర్స్ ఎర్రర్స్ (చెత్త తప్పిదాలు) చేశాడు. వర్షం మరియు ఇతర కారణాల వల్ల ఆలస్యంగా ప్రారంభమైన ఈ మ్యాచ్ తెల్లవారుజామున 3:30 గంటలకు ముగిసింది. అద్భుత ప్రదర్శన చేసిన షెల్టన్ తన కెరీర్‌లో రెండోసారి గ్రాండ్‌స్లామ్ సెమీస్‌కు అర్హత సాధించాడు.

శీతల్ దేవి 'స్వర్ణ' బాణం

వరల్డ్ ఆర్చరీ పారా సిరీస్‌లో భారత్ పతకాల పంట!
కాంపౌండ్ ఈవెంట్ షూట్-ఆఫ్‌లో పసిడి నెగ్గిన భారత పారా సంచలనం
మొత్తం 15 పతకాలతో అగ్రస్థానంలో నిలిచిన భారత ఆర్చర్లు

బలగం టీవీ, హైదరాబాద్

భారత పారా ఆర్చరీ సంచలనం శీతల్ దేవి అంతర్జాతీయ వేదికపై మరోసారి దేశ జెండాను రెపరెపలాడించింది. అహ్మదాబాద్ వేదికగా జరుగుతున్న 'వరల్డ్ ఆర్చరీ పారా సిరీస్ 2026 స్టేజ్-3'లో అద్భుత ప్రదర్శనతో శీతల్ స్వర్ణ పతకాన్ని ముద్దాడింది. మహిళల కాంపౌండ్ వ్యక్తిగత విభాగంలో పోటీపడిన ఆమె, ఫైనల్‌లో కజకిస్థాన్‌కు చెందిన ఐజాదా సీడన్‌పై ఉత్కంఠ పోరులో విజయం సాధించింది.

షూట్-ఆఫ్‌లో వీరోచిత విజయం: ఫైనల్ పోరు అత్యంత హోరాహోరీగా సాగింది. నిర్ణీత రౌండ్లు ముగిసేసరికి ఇద్దరూ 144-144తో సమంగా నిలవడంతో విజేతను నిర్ణయించేందుకు మ్యాచ్ షూట్-ఆఫ్‌కు దారితీసింది. తీవ్ర ఒత్తిడిలోనూ అద్భుత ఏకాగ్రతను ప్రదర్శించిన శీతల్ 10-9 తేడాతో ప్రత్యర్థిని చిత్తు చేసి పసిడి పతకాన్ని కైవసం చేసుకుంది. వరల్డ్ ఆర్చరీ పారా సిరీస్‌లో శీతల్‌కు ఇదే తొలి వ్యక్తిగత స్వర్ణం కావడం విశేషం.

మిక్స్‌డ్‌లోనూ మెరిసిన శీతల్: కేవలం వ్యక్తిగత విభాగంలోనే కాకుండా మిక్స్‌డ్ టీమ్ విభాగంలోనూ శీతల్ పతకాన్ని సాధించింది. తోమన్ కుమార్‌తో కలిసి బరిలోకి దిగిన ఈ భారత ద్వయం కాంస్య పతక పోరులో 157-145 తేడాతో ఇరాక్ జోడీ (సారా అల్-హమీద్)పై ఘనవిజయం సాధించి కాంస్యం గెలుచుకుంది.

హర్విందర్ - భావన జోడీకి పసిడి: రెండుసార్లు పారాలింపిక్స్ మెడలిస్ట్ హర్విందర్ సింగ్ మరియు భావన జంట రికర్వ్ మిక్స్‌డ్ టీమ్ ఫైనల్‌లో చెలరేగారు. చైనాకు చెందిన లియాంగ్ కియురోంగ్-షియా లే జోడీని 6-0 తేడాతో స్వీప్ చేసి పసిడి పతకాన్ని ముద్దాడారు.

వెల్లువెత్తిన పతకాలు (భారత విజేతలు):



కాంపౌండ్ మహిళల వ్యక్తిగత: సరిత 141-140తో చైనా షూటర్ వాంగ్‌పై నెగ్గి కాంస్యం సాధించింది.

రికర్వ్ మహిళల వ్యక్తిగత: భావన 6-0తో స్వదేశీ ఆర్చర్ రాజశ్రీ రాథోడ్‌పై నెగ్గి కాంస్యం అందుకుంది.

కాంపౌండ్ పురుషుల వ్యక్తిగత: తోమన్ కుమార్ 143-138తో ఇరాక్‌కు చెందిన అబ్బాస్ కాధిమ్‌పై నెగ్గి కాంస్యం పడగొట్టాడు.

మొత్తం 15 పతకాలు: ఈ టోర్నీని భారత్ బృందం చిరస్మరణీయంగా ముగించింది. భారత ఆర్చర్లు మొత్తం 15 పతకాలను (4 స్వర్ణాలు, 3 రజతాలు, 8 కాంస్యాలు) సాధించి అంతర్జాతీయ స్థాయిలో పారా ఆర్చరీలో తమ ఆధిపత్యాన్ని చాటుకున్నారు.



న్యూజిలాండ్‌లో 'ఇండియా' ఫీవర్

టికెట్ల కోసం అభిమానుల తీవ్ర పోటీ!
సేల్స్ మొదలైన కొద్ది రోజులకే 50 వేలకు పైగా టికెట్లు హాట్ కేకులు ఈడెన్ పార్క్ ఆరో లెవల్ ఓపెన్.. అక్టోబర్ 22 నుంచి మ్యాచ్‌ల మోత

బలగం టీవీ, హైదరాబాద్

అక్టోబర్ చివరి వారం నుంచి భారత్, న్యూజిలాండ్ మధ్య ప్రారంభం కానున్న ద్వైపాక్షిక సిరీస్‌కు కివీస్ గడ్డపై అపూర్వ స్పందన లభిస్తోంది. మ్యాచ్‌ల టికెట్ల విక్రయాలు మొదలైన రెండు వారాల్లోనే ఏకంగా 50 వేల మార్క్ దాటినట్లు న్యూజిలాండ్ క్రికెట్ (NZC) అధికారికంగా ప్రకటించింది. టీమిండియా పర్యటన కావడం వల్లే ఈ స్థాయిలో డిమాండ్ ఏర్పడిందని బోర్డు స్పష్టం చేసింది. అభిమానుల తాకిడి తట్టుకోలేక పలు స్టేడియాల్లో అదనపు సీటింగ్ విభాగాలు కూడా తెరవాల్సి వచ్చింది.

తొలి 48 గంటల్లోనే 26 వేలు: ఆగస్టు 24న ప్రారంభమైన ప్రీ-సేల్ విండోలోనే టికెట్లు హాట్ కేకుల్లా అమ్ముడయ్యాయి. తొలి 48 గంటల్లోనే 26 వేల టికెట్లు అమ్ముడుపోవడం గమనార్హం.

హాగ్లీ ఓవల్ (క్రైస్ట్‌చర్చ్): అక్టోబర్ 24న జరిగే రెండో టీ20కి ఇప్పటికే 75 శాతం టికెట్లు ఖాళీ అయ్యాయి. కేవలం 9 వేల సామర్థ్యం ఉన్న ఈ మైదానంలో నవంబర్ ఆఖరి వారంలో రెండో టెస్టు కూడా జరగనుంది.

ఈడెన్ పార్క్ (ఆక్లాండ్): అక్టోబర్ 30న జరిగే నాలుగో టీ20కి ఊహించని డిమాండ్ రావడంతో స్టేడియంలోని 'ఆరో లెవల్' (Level 6) సీటింగ్‌ను మ్యాచ్ కోసం అందుబాటులోకి తెచ్చారు. 2019లో భారత్ పర్యటించిన తర్వాత మళ్లీ ఇన్నాళ్లకు ఈ విభాగాన్ని తెరవడం విశేషం.

చారిత్రాత్మక పర్యటన – మొత్తం 12 మ్యాచ్‌లు: న్యూజిలాండ్ క్రికెట్ చరిత్రలోనే ఒకే పర్యటనలో అత్యధిక మ్యాచ్‌లు (12 మ్యాచ్‌లు) ఆడనున్న విదేశీ జట్టుగా భారత్ నిలవనుంది. ఈ సుదీర్ఘ పర్యటనలో భారత్ 5 టీ20లు, 5 వన్డేలు, 2 టెస్టులు ఆడనుంది. కివీస్ హోమ్ సమ్మర్ సీజన్ ఈ సిరీస్‌తోనే ఘనంగా ప్రారంభం కానుంది.

భారత్ పర్యటన పూర్తి షెడ్యూల్:

టీ20 సిరీస్ (5 మ్యాచ్‌లు): అక్టోబర్ 22, 24, 27, 30, నవంబర్ 1.

వన్డే సిరీస్ (5 మ్యాచ్‌లు): నవంబర్ 4 (ఆక్లాండ్), నవంబర్ 7 (వెల్లింగ్టన్), నవంబర్ 10 (హామిల్టన్), నవంబర్ 13, 15 (టౌరంగా).

తొలి టెస్ట్: నవంబర్ 19 – 23 (బేసిన్ రిజర్వ్, వెల్లింగ్టన్).

రెండో టెస్ట్: నవంబర్ 27 – డిసెంబర్ 1 (హాగ్లీ ఓవల్, క్రైస్ట్‌చర్చ్).

చైనాతో మ్యాచ్ డ్రా

గోల్‌లెస్ డ్రాతో ముగిసిన భారత్-చైనా హోరాహోరీ పోరు
ఉత్తమ గోల్ డిఫరెన్స్‌తో ఎలీట్ పూల్‌లో అగ్రస్థానంలో భారత్
జూనియర్ ఆసియా కప్ క్వార్టర్స్‌లో 'ఇండో-పాక్' హైవోల్టేజ్ పోరు!

బలగం టీవీ, హైదరాబాద్

చైనా వేదికగా జరుగుతున్న మహిళల జూనియర్ ఆసియా కప్ హాకీ టోర్నీలో భారత జూనియర్ మహిళల జట్టు అజేయంగా క్వార్టర్ ఫైనల్లోకి అడుగుపెట్టింది. బుధవారం ఆతిథ్య చైనాతో జరిగిన గ్రూప్ దశ చివరి మ్యాచ్‌ను భారత జట్టు 0-0 తో డ్రాగా ముగించింది. ఈ ఫలితంతో చెరో పాయింట్ లభించడంతో ఉభయ జట్లు ఫుల్ దశను 10 పాయింట్లతో (3 విజయాలు, 1 డ్రా) ముగించాయి. అయితే మెరుగైన గోల్ డిఫరెన్స్ (Goal Difference) కారణంగా భారత్ ఎలీట్ పూల్‌లో అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. గురువారం జరగనున్న తొలి క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో భారత్ తలపడనుంది.

సూపర్ సేవ్‌తో మెరిసిన గోల్‌కీపర్ నిధి:

మొదటి క్వార్టర్ నుంచే చైనా జట్టు తీవ్ర ఒత్తిడి పెంచింది. తొలి క్వార్టర్‌లో చైనాకు పెనాల్టీ కార్నర్‌తో పాటు ఏకంగా పెనాల్టీ స్ట్రోక్ దక్కింది. అయితే భారత గోల్‌కీపర్ నిధి అద్భుతమైన డైవ్‌తో ఆ పెనాల్టీ స్ట్రోక్‌ను అడ్డుకుని భారత్‌ను గట్టెక్కించింది. నిధి చేసిన ఈ సూపర్ సేవ్ భారత జట్టులో తీవ్ర ఆత్మవిశ్వాసాన్ని నింపింది.

ముగియని డెడ్‌లాక్:

రెండో క్వార్టర్‌లో భారత్ లభించిన పెనాల్టీ కార్నర్ అవకాశాలను సరిగ్గా వినియోగించుకోలేకపోయింది. చైనా డిఫెండర్లు గట్టిగా నిలబడటంతో ప్రథమార్ధం 0-0తో ముగిసింది. ఆ తర్వాత మూడు, నాలుగో క్వార్టర్లలో ఇరు జట్లు గోల్ కోసం తీవ్రంగా శ్రమించినప్పటికీ, ఇరు జట్ల డిఫెండర్లు, గోల్‌కీపర్లు పక్కా ప్రణాళికతో అడ్డుకోవడంతో ఒక్క గోల్ కూడా నమోదు కాలేదు.



క్వార్టర్స్‌లో పాక్‌తో సమరం:

ఎలీట్ పూల్ టేబుల్ టాప్‌గా నిలిచిన భారత్, గురువారం జరిగే క్వార్టర్ ఫైనల్లో ఛాలెంజర్ పూల్‌లో మూడో స్థానంలో నిలిచిన పాకిస్థాన్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. అజేయ ఫామ్‌లో ఉన్న భారత జూనియర్ జట్టు క్వార్టర్స్‌లోనూ విజయం సాధించి సెమీస్‌కు దూసుకెళ్లాలని పట్టుదలతో ఉంది.